ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 17, మార్చి 2025 16 పేజీలు




# నేటి ప్రజావాణి రద్దు : కలెక్టర్ జితేష్ వి పాటిల్

6వ పేజీలో...



# రాముని సన్నిధిలో..

# ఆధిపత్య పోరు

## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల నిర్వహణపై నీలినీడలు

- నా మాటే శాసనం అంటున్న కార్యనిర్వహణాధికారి
- ఆగమశాస్త్రం నిర్వహణలో మాదే సర్వాధికారం అంటున్న అర్చకులు
- సోషల్‌మీడియా సాక్షిగా ఆలయ పరువు తీస్తున్న ఇరు వర్గాల రగడ
- సమస్యలన్నింటికి ఈవోనే కారణమంటున్న అర్చకస్వాములు
- దొంగలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటే తప్పా.. అంటున్న ఈవో
- నిద్రావస్థలో దేవాదాయ శాఖ
- రాముడి సన్నిధిలో జరుగుతున్న రచ్చపై విచారణ చేపట్టని అధికార యంత్రాంగం

**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఇటీవల అనేక అవినీతి ఆరోపణలకు నిలయంగా మారుతుంది. ఇది సరిపోదన్నట్లుగా ఇటీవల సాక్షాత్తు శ్రీస్వామి వారి ఆలయ పవిత్రతను కాపాడాల్సిన ఆలయ కార్యనిర్వహణాధికారి ఒకవైపు, ఆలయ అర్చకస్వాములు మరోవైపు బహిరంగంగానే విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ సామాజిక మాధ్యమాల్లో రచ్చ చేస్తున్నారు. 14వ తారీఖు శుక్రవారం ఈవో రమాదేవి, ప్రధాన అర్చకుల బృందం సంయుక్తంగా మాది తప్పు కాదంటే .. మాది తప్పు కాదని సమర్థించుకుంటూ ఒక వీడియోను పత్రికా ముఖంగా విడుదల చేశారు. ఇది సరిపోదన్నట్లుగా ఆదివారం అర్చకస్వాములు మరొక వీడియోను విడుదల చేస్తూ ఈ చర్యలన్నింటికి ముమ్మాటికి ఈవో రమాదేవినే బాధ్యురాలని తెలియజేశారు.

16 లో..

శుక్రవారం ఈవో, అర్చకులు విడుదల చేసిన వీడియో చిత్రం



ఆదివారం అర్చకులు విడుదల చేసిన వీడియో చిత్రం



## దేవస్థాన ఈవో వివరణ

ఆదివారం అర్చకస్వాములు పాత్రికేయులకు విడుదల చేసిన వీడియోపై దేవస్థాన కార్యనిర్వహణాధికారిను ప్రభాతవార్త వివరణ కోరగా ... ఒక పత్రికలో అర్చకులపై అభ్యంతరకరంగా వచ్చిన వార్తపై ఖండన ఇస్తున్నామని తెలియజేశారని అన్నారు. శ్రీరామనవమి ఉత్సవాల దృష్ట్యా ఏర్పాట్లలో నిమగ్నమైన కారణంలో అర్చకులు వీడియోలో ఏం మాట్లాడారో చూడలేదని బదులిచ్చారు. భద్రాద్రి దేవస్థానంలో ఏం జరుగుతుందో జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, రాష్ట్ర మంత్రులు గమనిస్తున్నారని, ఉత్సవాల అంకురార్పణ కార్యక్రమం ఎందుకు ఆలస్యం అయినదో సాక్షాత్తు శ్రీరాముడికే తెలుసునని అన్నారు.

16లో..



రామాలయం ఈవో



8వ పేజీలో...

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

- ప్రతి హామీ అమలు చేస్తాం..
- నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు
- వైద్యంపై ప్రత్యేక దృష్టి..
- బిఆర్ఎస్ ఆరోపణలు సరికాదు..
- సంక్షేమానికి పెద్దపీట: మంత్రి పొంగులేటి

**ఇల్లందు, మార్చి 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇల్లందు పట్టణ, మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.



2వ పేజీలో...

# దంచికొడుతున్న..

# ఎండలు

- తల్లడిల్లుతున్న ప్రజలు
- సాధారణ ఉష్ణోగ్రత కన్నా భానుడి తీవ్రత
- కర్ఫ్యూను తలపిస్తున్న వాతావరణం
- నగరంలో నిర్మానుష్యంగా రహదారులు

**క్రైమ్ ఖమ్మం, ప్రభాతవార్త** భానుడి ప్రతాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు, ఎండలు మాత్రం దంచి కొడుతున్నాయి. వడగాల్పుల తీవ్రత వల్ల నగరంలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి, అదివారం ఒక్కసారిగా పగటి ఉష్ణోగ్రత పెరగడంతో బెంబేలెత్తిపోయారు, వాతావరణం ఒక్కసారిగా పెరగడంతో రోడ్ల జనం కనిపించలేదు, వేసవి ప్రవేశంతో ఎండలు మాత్రం

# నేరాలు-దారుణాలు

## నేనే మోనార్క్ నీ ...అంతా నా ఇష్టమే ..!

-విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కిన ఓ ప్రధానోపాధ్యాయుడు...?

-ముక్క కొరకాల్సిందే.. చిందువేయాల్సిందేనంటూ హుకుం..

-విద్యార్థుల దగ్గర నుంచి డబ్బులు గుంజుకుంటున్న దుస్థితి




-పదో తరగతి ""వీడ్కోలు"" పేరుతో వేయిల్లో వసూలు చేస్తున్నాడంటూ ఆరోపణలు

-తల్లిదండ్రులు డబ్బులు ఇచ్చే వరకు పట్టిపీడిస్తున్న విద్యార్థులు

-డబ్బులిచ్చే స్తోమత లేక అల్లాడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

-చోద్యం చూస్తు పట్టించుకోని అధికారులు

**చింతకాని, ప్రభాతవార్త, మార్చి 16 :** పదో తరగతి పరీక్షలు ఈనెల 21 నుంచి జరుగుతున్న తరుణంలో అలాంటి చివరి రోజుల్లో ఉన్న స్థితిలో పదో తరగతి విద్యార్థులను పరీక్షలు రాసేందుకు అన్ని విధాలుగా సిద్ధం చేసి విద్యార్థులను పరీక్షల సమయంలో పాటించవలసిన మెలుకులు, ప్రణాళికలను రచించి వారికి విపులంగా వివరించాల్సినా ఓ ప్రధానోపాధ్యాయుడు ...నేనే మోనార్క్ని ...అంతా నా ఇష్టమే .. నన్ను ఎవరు ఏమి చేయలేరు అనుకున్నాడు ఏమో తెలియదు లే గాని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు హై స్కూల్ లో ఫేర్వెల్ పార్టీలను స్కూల్ సమయం లో పెట్టుకోవాలని ,డీజే లు వాడొద్దనీ...చికెన్ తో భోజనం అసలు పెట్టొద్దని... ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థుల దగ్గర్నుంచి డబ్బులు వసూలు చేయొద్దని ఈ మధ్య నే రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ అధికారులు నిబంధనలను జారీ చేసిన సంగతి తెలిసిందే విద్యాశాఖ అధికారులు జారీ చేసిన నిబంధనలను తుంగలో తొక్కి పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభకు డీజే సౌండ్ సిస్టం పెట్టాల్సిందేనని ... పాటలకు చిందులు వేయాల్సిందేనని వీటికి తోడు..ముక్క కొరకాల్సిందే... అనే విధానంలో ఓ ప్రధానోపాధ్యాయుడు వ్యవహరిస్తున్న తీరు మండల పరిధిలోని కొదుమురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంటుంది ..పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను ఈ నెల 19వ తేదీన ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే ఈ వీడ్కోలు సభ ను అంగు ఆర్భాటం తో నిర్వహించేందుకు అయ్యే ఖర్చులు వేయిల్లో ఉంటుందని ఆ డబ్బంతా విద్యార్థుల నుంచి వసూలు చేయలని ప్రధానోపాధ్యాయుడు హుఖం జారీ చేసి వసూళ్లు చేస్తున్న దౌర్భాగ పరిస్థితి నెలకొందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు డబ్బులు వసూలు చేయడం ద్వారా నిరుపేదల విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.. 9వ తరగతి ,పదో తరగతి విద్యార్థులు సుమారు 49 మంది ఉండగా ఒక్కొక్కరి నుంచి 500 రూపాయల వరకు వసూలు చేయడం జరిగిందని, ఇదంతా మీ సంతోషం ..మీకోసమే ...అంటూ ప్రగల్బాలు పలుకుతూ ఎవరు డబ్బులు ఇవ్వకపోయినా మేము మానేస్తాం .. వారినీ పరీక్షలు రాయటానికి కూడా పంపించమంటూ విద్యార్థుల్ని పలు రకాలుగా బెదిరిస్తూ వేధిస్తున్న సందర్భాలు కూడా లేకపోలేదని విద్యార్థల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు అంతేకాకుండా 8వ తరగతి విద్యార్థులకు 200 రూపాయలు మిగిలిన తరగతికి సంబంధించిన విద్యార్థులకు 100 రూపాయల చొప్పున డబ్బులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు అసలు వీడ్కోలు సభకు వేయి ల్లో వసూలు చేసి ఖర్చు పెట్టాల్సిన అవసరం ఏముందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇన్చార్జిగా పని చేస్తున్నా ఈ ప్రధానోపాధ్యాయుడు ఒంటెద్దు పోకడలతో నియంతల వ్యవహరిస్తూ నేను చెప్పిందే వేదంలాగ తయారు చేస్తూ హెచ్చరికలు జారీ చేయడము ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు ప్రధానోపాధ్యాయుడు తోడుగా క్రీడలు విభాగానికి చెందిన ఉపాధ్యాయుడు సపోర్ట్ చేసి ఇద్దరు కలిసి విద్యార్థుల కుటుంబాములలో నిప్పులు కొంపటిగా తయారు చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు నిన్నగాక మొన్న కొదుమూరు గ్రామానికి చెందిన ఓ నిరుపేద విద్యార్థి తల్లి 750 రూపాయల ఇవ్వలేక సదర విద్యార్థిని మందలించినందుకు ఆ విద్యార్థి నేను స్కూలుకు వెళ్ళను.. నేను ఇంట్లోనే ఉంటాను.. పరీక్షలు కూడా రాయనంటూ ఇంట్లో బీస్మించుకొని అన్నం తినకుండా పస్తులు ఉండటంతో ఆ విద్యార్థి తల్లి చేసేదేమీ లేక ఇంట్లో ఉన్న ఒక వస్తువుని తాకట్టు పెట్టి ఆ డబ్బులను ఆ విద్యార్థికి ఇచ్చి పంపించే దౌర్భాగ పరిస్థితి నెలకొందంటే వీరు బరితెగింపు , విద్యార్థుల పట్ల హెచ్చరికలు ఏ స్థాయిలో ఉందో దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది అయినా 21వ తేదీన పదో తరగతి పరీక్షలు పెట్టుకొని 19వ తేదీన వీడ్కోలు సభ పెట్టడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్థానికులు కూడా మండిపడుతున్నారు ఈ వీడ్కోలు సభలో విద్యార్థులకు ఏదైనా జరగరాని సంఘటనలు చోటు చేసుకుంటే పరిస్థితి ఏ స్థితిలో ఉంటుందో ఎవరు ఊహించలేరని పలువురు ఆందోళన చెందుతున్నారు ఈ వీడ్కోలు సభకు విందు, వినోదలే కాకుండా డిజె సౌండ్ సిస్టం తో పాటలు పెట్టి వీరికి చికెన్ తో భోజనాలు పెట్టి చిందులు వేయాల్సిందేనని సదరు ప్రధానోపాధ్యాయుడు ఆరాటపడుతున్నారు అంతేకాకుండా డాన్స్ లు వేసేందుకు ఒక్కొక్క విద్యార్థికి శారీ ఖర్చు 1100 రూపాయలు అవుతుందని అట్టి డబ్బులు కూడా వసూలు చేయడం జరిగిందని అన్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిరుపేద విద్యార్థుల జీవితాలతో చెలగాటము ఆడుతూ దేశపు అధికారుల నిబంధనలను తుంగలో తొక్కి ఒంటెద్దు పోకడలకు వెళ్తున్న ఈ ప్రధానోపాధ్యాయుడు, క్రీడా విభాగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు తీరుపై చర్యలు తీసుకొని ఈ వీడ్కోలు సభను నిలిపివేయాలని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

### -నిబంధనలను విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవూ..

### -ఎంఈఓ విరపనేని శ్రీనివాస రావు

విద్యాశాఖ అధికారులు జారీచేసిన నిబంధనలను విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి వీరపనేని శ్రీనివాసరావు తెలిపారు కొదుమూరు హైస్కూల్లో విద్యార్థుల దగ్గర్నుంచి డబ్బులు వసూలు చేశారని ,డీజే లు, విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేయటం , చికెన్ తో భోజనాలు వంటి ఏర్పాటు ఫేర్వెల్ పార్టీలో చేయటం జరుగుతుందన్న విషయంపై "వార్త" వివరణ కోరగా ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులు దగ్గర్నుంచి డబ్బులు వసూలు చేయరాదని.. డీజే లు అస్సలు వాడుకూడదనీ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో చికెన్ విద్యార్థులకు అస్సలు పెట్టకూడదని ఇట్టి నిబంధనలకు విరుద్ధంగా చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు.



## కొండమల్లేపల్లి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

...ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి,16మార్చి,ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలన్నదే తన కర్తవ్యంఅన్నారు.మండలంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలోని జానిగాని తండాలో ఆదివారం రూ.20లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కొండమల్లేపల్లి గ్రామ ప్రజల మంచినీటి సౌకర్యంకోసం 15.లక్షలతో నూతన పైప్‌లైన్ నిర్మాణం ప్రారంభం,గ్రామ పంచాయతీలో వివిద వార్డుల్లో రూ.90లక్షలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండమల్లేపల్లిలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని,ప్రతి గ్రామానికి ,వాడకు సిసి రోడ్ల నిర్మాణం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణపనులు చేపడతామని అన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్ధశ వచ్చిందన్నారు.రాష్ట్రంలో గత పాలకుల చేతుల్లో నిరాధరణకు ,నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందని,గ్రామాభివృద్ధికోసం ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి,నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్‌ఖాన్,మాజి ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్‌టెడ్డి,కోట్ల జగదీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ,పిఏసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి,నాయిని ప్రభాకర్‌రెడ్డి,ఎంపిడివో బాలరాజు రెడ్డి, పిఆర్‌డిఈ జీవన్‌సింగ్,పిఆర్ఏఈ ఇందిర,ఈవో డాకు నాయక్,మాజి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,మాజీ జెడ్పీటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, పట్టణ అధ్యక్షులు ఖైసర్‌ఖాన్,మాజీ సింగిల్విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్,బోడిగె శంకర్ గౌడ్,విప్పలపల్లి జితేందర్ యాదవ్, సురేందర్‌రెడ్డి, నజీర్,మౌలానా,తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్యను పరమార్శించిన మార్కెట్ డైరెక్టర్లు

***నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 16***

చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐత రాజు యాదయ్య ప్రమాదవశాత్తు గాయపడి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు స్థానిక నాయకులు ఆదివారం ఆయన నివాసానికి వెళ్ళి యాదయ్యను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.పరామర్శించిన వారిలో డైరెక్టర్లు తొడుచు వీరయ్య, ధార యాదయ్య, విశ్రాంత ఉద్యోగస్థులు రాధారపు బిక్షపతి,గర్దాసు కేశవులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల యాదగిరి రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉపాధి ఆడిట్‌లో సీపీయం ఆగ్రహం



సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ సారపాక మేజర్ పంచాయతీలో ఉపాధి ఆడిట్ 2023 నుండి ఆడిట్ ఆదివారం జరిగింది. సారపాక పంచాయతీలో ప్రజా సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తూ సీపీయం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కొలతలు పేరుతో ఉపాధి కార్మికులను మోసం చేస్తున్న అధికారులు కనీసం రూ.150లు కూడా పడట్లేదని, కంటికి నేల తెగటం లేదని పనిచేస్తున్న కార్మికులకి చేతులు బొబ్బలు వచ్చి పగిలి రక్తాలు కారుతున్నాయి కానీ కనికరం లేని ప్రభుత్వం కొలతల పేరుతో ఉపాధి కార్మికుల్ని మోసం చేస్తున్న ప్రభుత్వం అధికారులు జాబ్ కార్డులో కొలతలు అనేది లేదని, ప్రభుత్వం ఇచ్చిన బుక్కులో కానీ లేదు ప్రభుత్వాలు చెప్పేది ఒకటి అనుసరించేది ఒకటి, అందువల్ల ఉపాధి కార్మికులు ఉపాధి పనికి దూరం అవుతున్న పరిస్థితి దారుణమన్నారు. కొలతలు లేకున్నానే 300 రూపాయలు ఇవ్వాలని ఒకవేళ ఆరు గంటలు లేదా 8 గంటలు పని చేపిచ్చినట్లయితే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 600 రూపాయలు రోజు కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ కొలతలతోటి ముడి పెడితే సహించబోమని కనీసానికి ప్రభుత్వం నిర్ణయించిన 300 రూపాయలు ఇవ్వాలని కోరారు. మూడు ఫోటోలు రోజుకి తీయాలంటే గంట టైం పోతుందని ఫోటోలుకే పోతుందని అన్నారు ఆ విధానాన్ని మానుకోవాలని తెలిపారు ఒక్క ఫోటో చాలని మూడు ఫోటోలు అవసరం లేదని రోజుకి పని మీదికి వెళ్ళినప్పుడు ఒక గ్రూప్ ఫోటో అని పనిచేసినప్పుడు ఒక గ్రూపు ఫోటో అని పని నుంచి వచ్చేటప్పుడు మరొక గ్రూప్ ఫోటో మొత్తం మూడు ఫోటోలు తో ఉపాధి కార్మికుల్ని అనేకమైన ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు ప్రభుత్వం ఒక్క ఫోటో ఉండే విధంగా చేయాలని ఆడిట్ గ్రామ సభలో డిమాండ్ చేయడం జరిగింది మంచినీళ్ల గడ్డ పలుగు తట్టలకు డబ్బులు కట్టించాలని 300 రూపాయలు ఇవ్వాలని సారపాక పంచాయతీ కార్యదర్శి మహేష్ వారిని కోరగా మేము ఈ గ్రామ సభలో తీర్మానం చేసి 300 వచ్చే విధంగా పై అధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు కానీ ఉపాధి పనిని పూర్తిగా రద్దు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని అందుకు ఉపాధి కార్మికులు సమస్యల పైన పోరాటానికి ముందుకు రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో భుక్య లక్ష్మణ్, తమ్మిశెట్టి వీరమ్మ, శైలజ, రామారావు, ఝాన్సీ, గౌరమ్మ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# భగ్గుమంటున్న భానుడు

**-సూర్యుని ప్రతాపానికి బెంబేలెత్తుతున్న ప్రజలు**

**-శీతల పానీయాలకు పెరుగుతున్న గిరాకీ**

**-సేద తీరేందుకు చెట్ల కింద చేరుతున్న జనం**

**-ఉబ్బతీత, ఉక్కపోతలతో జనం ఉక్కిరిబిక్కిరి**



బూర్గంపహాడ్, మార్చి 17,ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఎండలు మండు తున్నాయి. గత కొద్ది రోజులుగా ఎండలు తీవ్రత మరింత పెరిగి సూర్యుడు తన ప్రతాపాన్ని భూగోళంపై చూపిస్తూ నిప్పుల కొలిమిలా ఉంటున్నాడు. ప్రస్తుతం ఎండాకాలమైనా వాతావరణం మండేకాలంలా వుంది. రాష్ట్రంలో ఎండలు మండుతుండుగా మండలంలో సైతం ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ఈ సంవత్సరం మార్చి నెలలోనే భానుడు భగ్గుమంటున్నాడు. భానుడి ప్రతాపానికి ప్రజలు బెంబేలెత్తుతు న్నారు. ఎండను తట్టుకోలేక సేదతీరేందుకు చెట్ల క్రిందకు చేరుతున్నారు. గతం సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం వేసవి తీవ్రత ఎక్కువగానే కనిపిస్తుంది. సూరీడు ప్రతాపానికి ప్రజలు తట్టుకోలేక పోతున్నారు. వేసవి వచ్చిందంటే చాలు భయభ్రాంతులకు గురయ్యే మండలవాసులు ఈ వేసవి సమయానికే బెంబేలెత్తుతు న్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఒకప్పుడు ఎండాకాలమంటే చల్లగా ఉంటుంది అని అనుకునేవారు. కాని ఇప్పటి ఎండాకాలం ఎండలకు చల్లదనం పోయి వేడిమి తాకుతుంది. దీంతో మండల వాసులు ఎండ. తాకిడిని తట్టుకోలేక ఇళ్ళనుండి బయటకు రాకుండా గృహాల్లోనే సమయం గడుపుతున్నారు. సాయంత్రం 6 గంటలైనా బయటకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. తప్పనిసరి పనులున్న వారు తప్ప మిగతా ప్రజలందరూ బయటకు రాని పరిస్థితి నెలకొంది. మండలం అత్యధిక భాగం అడవితో నిండి ఉండేవి. ప్రస్తుతం అడవులు సైతం క్రమేపీ తగ్గడంతో ఎండతీవ్రత సైతం క్రమేపీ పెరుగుతుంది. మధ్యాహ్నా సమయంలోనైతే అసలు బయటకు వచ్చే పరిస్థితే కనిపించడం లేదు. ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు జంతువులు పక్షులు దాహార్తి కోసం వెంపర్లాడుతున్నా యి. ఎండ వేడిమి పెరగడంతో అత్యవసరమైతే తప్ప ఎండలో తిరగద్దని వైద్యులు సూచిస్తున్నారు.

### -శీతల పానీయాలకు పెరిగిన గిరాకి

శీతల పానీ యాలను తాగుతూండతంతో శీతల పానీయాలకు గిరాకీ పెరుగుతుంది. ఈ శీతలపానీయాలను సేవించిన ప్రజల చల్లని గాలి, చల్లదనం కోసం చెట్ల కింద చేరుకోని సేద తీరుతున్నారు. ఇప్పుడే ఎండ తీవ్రత ఇలా ఉంటే మే నెలలో ఇంకా ఎలా ఉంటుందో అని ఆందోళన చెందుతున్నారు. ఈ ఎండ తీవ్రతకు జనాలు రోడ్లమీదకు రాకపోవడంతో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. సాయంత్రం గం.6.00 తరువాత గాని బయటకు వచ్చి తమ పనులను చక్కదిద్దు కుంటున్నారు.




## సీసీ రోడ్లకు శంకుస్థాపన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణా ప్రభుత్వం,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగము వారి సహకారంతోఆదివారం దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మినగరం రూ.10 లక్షలు, ములకపాడు రూ.10లక్షలు,సున్నంబట్టి రూ.10 లక్షలు గ్రామాలలో ఒక్కో గ్రామానికి రూ.10లక్షల చొప్పన సుమారు రూ.30 లక్షల అంచనా వ్యయంతో కూడిన అంతర్గత సిసి రహదారుల నిర్మాణపనుల శంకుస్థాపనలకు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల సంబధిత అధికారులు, పోలీస్ అధికారులు,సిబ్బంది, మండల పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు,అభిమానులు సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## గడపనేని రత్తమ్మకు ఎమ్మెల్యే డా.తెల్లం ఘననివాళి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దమ్ముగూడెం మండలం పరిధిలోని దుమ్ముగూడెం గ్రామానికి చెందిన గడపనేని రత్తమ్మ ఇటీవల పరమపదించారు. కాగా ఆదివారం వారి స్వగృహం నందు జరిగిన దశదినకర్మలకు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు హాజరై రత్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గిరిదర్బార్‌కు సకాలంలో హాజరు కావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# 63వ అంతర్జాతియ వినియోగదారుల హక్కుల దినోత్సవం...

కొత్తగూడెం టౌన్, మార్చి 16 (ప్రభాతవార్త):




సూపర్ బజార్ సెంటర్ లోని బి.సి.సంఘం అసోసియేషన్ హాల్ లో దక్షిణ ఇండియా వినియోగదారుల జాయింట్ సెక్రటరీ పి.శ్యామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన 63వ అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅధితిగా జీ.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు మాట్లాడుతూ...వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వారి పక్షాన విరోచితంగా పోరాడి వారి హక్కుల కోసం ప్రతి నిత్యం పనిచేయాలని కోరినారు. మనిషి జీవితంలో పుట్టిన దగ్గర నుంచి చివరి వరకు తన జీవితాంతం కన్స్యూమర్(వినియోగదారులు) గా ఉంటామని, మన హక్కులను వీరి ద్వారా ఉపయోగించుకోవాలని కోరినారు. వినియోగదారుల అసోసియేషన్, వినియోగదారులకు అవగాహన సదస్సు లు ఏర్పాటు చేయాలని కోరినారు. ఈ సమావేశంలో ఐక్య తల్లిదండ్రులు వేదిక కన్వీనర్ రత్నాకర్, హారిత, లత, సాంబయ్య, సంపత్, కమలారాణి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారించాలి...

**- దుబ్బ తండా గ్రామస్తుల ఆందోళన**

**- వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి నిరసన**

**- ఎమ్మెల్యే హామీతో ఆందోళన విరమణ**

జూలూరుపాడు, మార్చి 16 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని దుబ్బ తండా గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడి నివారించాలంటూ గ్రామస్తులు ఆదివారం ఆందోళన చేపట్టారు వాటర్ ట్యాంక్ పైకి నిరసన వ్యక్తం చేశారు సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాల్లోత్ మంగీలాల్ నాయక్ దుబ్బ తండా చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న యువకుల నుండి సమస్యను అడిగి తెలుసుకున్నారు మిషన్ భగీరథ పథకం ద్వారా నీరు రావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వస్తే తాగునీరు లభించక ఇంటి అవసరాలకు వాడుకునేందుకు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని వారు తమ బాధని వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని నాయకులు ఇద్దరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి గ్రామస్తులతో ఫోన్ ద్వారా మాట్లాడించారు. తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన నిర్మించారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని గోపి మిరియాల కిరణ్ మెంతుల కృష్ణ పాతర్లపాటి సతీష్ మంద గోపయ్య గ్రామస్తులు యువకులు తదితరులు ఉన్నారు.

## మార్చి 23న కొత్తగూడెంలో ఆరోగ్య మహాసభలు

కొత్తగూడెం టౌన్, మార్చి 16 (ప్రభాతవార్త):

ఈనెల 23వ తేదీన, కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్లో, ప్రకృతి ఆరోగ్య మహాసభలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా, సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (పర్సనల్), వెల్ఫేర్(ఐ ఆర్ అండ్ పీఎం) కవిత నాయుడు, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ లను నిర్వాహకులు కలిసి, మొక్కలను అందించి అతిధులుగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ రిటైర్డ్ జనరల్ మేనేజర్ శనగ వెంకటేశ్వరరావు, మహాసభల కో ఆర్డినేటర్ జి సుగుణారావు, కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, బంగారి శంకర్, దయానంద సాగర్ లు పాల్గొన్నారు.



## సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శిగా నునావత్ విజయ్ కుమార్

లక్ష్మీదేవి పల్లి, మార్చి 16 (ప్రభాతవార్త):



రాష్ట్ర కో కన్వీనర్ బానోత్ హుస్సేన్ నాయక్ ఆదేశాల మేరకు సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శిగా నునావత్ విజయ్ కుమార్ ను నియమిస్తున్నట్లు సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాలోత్ శివ అన్నారు. ఆదివారం లక్ష్మీదేవిపల్లి లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో లక్ష్మీదేవి పల్లి మండలం మైలారం గ్రామానికి చెందిన నునావత్ విజయ్ కుమార్ ను బాధ్యతలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. నాపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించిన సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్. కి జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో. జిల్లా ఇన్చార్జి గుగులో చందర్ నాయక్. జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు విష్ణు నాయక్, రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత కంఠస్థ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన మాదినేని ఉష రాణిని ఘనంగా సత్కరించిన రాయల వీరన్న



కామేపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:

జాతీయ భగవద్గీత కంఠస్థ పోటీలు ఆన్లైన్లో కర్ణాటక రాష్ట్రం మైసూర్ సచ్చిదానంద స్వామి దత్తపీఠం ఆధ్వర్యంలో నిర్వహించగా కామేపల్లి మండలం జాస్తిపల్లి ఆడపడుచు ఏన్కూరు గ్రామ వాసి మాదినేని ఉషారాణి 18 అధ్యాయాలు, 700 శ్లోకాలు అలవోకగా చెప్పి బంగారు పతకం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా మాదినేని అశోకు ఉషారాణి దంపతులను జాస్తిపల్లి గ్రామానికి చెందిన రాయల వీరన్న ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.వెంకన్న పాల్గొన్నారు. అదేవిధంగా తూతకలింగన్నపేట కట్ట వైదేవి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఆమెను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, దేవస్థానం చైర్మన్, గ్రామ పెద్దలు, పురోహితులు, మహిళలు పాల్గొన్నారు. మాదినేని ఉషా రాణి కీర్తిశేషులు మల్లెంపాటి వీరయ్య చిన్న కుమార్తె. కోట మైసమ్మ తల్లి దేవస్థానం మాజీ చైర్మన్ మల్లంపాటి శ్రీనివాసరావు చెల్లెలు తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## నేడు జరగనున్న ప్రజావాణి రదు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్ మార్చి 16 (ప్రభాతవార్త):



17 వ తేదీ సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సోమ, మంగళవారాలు జిల్లా పర్యటన ఉన్నందున జిల్లా అధికార యంత్రాంగం అంతా పర్యటనలో నిమగ్ధమై ఉండటం వలన సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే డిఏ, పిఆర్సిని ప్రకటించాలి

**- టీఎస్టిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్య మోహన్ రాథోడ్**

కొత్తగూడెం టౌన్, మార్చి 16 (ప్రభాతవార్త):



అధికారంలో రావడానికి అమలుకాని హామీలు ఇచ్చి కేవలం జీతం మీద బ్రతికే ఉద్యోగులకు న్యాయపరంగా రావలసిన డి ఏ, పిఆర్సి గురించి అడగవద్దని చెప్పడం ఎంతవరకు సమంజసం అని టీ ఎస్ టి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూక్య మోహన్ రాథోడ్ అన్నారు. నెలకు రెండు లక్షలు సంపాదించే వారికి కూడా వైట్ రేషన్ కార్డు ఇచ్చి వారికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, సబ్సిడీ సిలిండర్లు ఉచిత బస్సు ప్రయాణం లాంటివి ఎవరు ఇవ్వమన్నారు? హామీలు ఇచ్చేటప్పుడు ఆర్థిక పరిస్థితిని ఎందుకు అంచనా వేయలేదు. వీరికి ఉద్యోగులే దొరికారా? ఉద్యోగి జీవితంలో ఒక ఇల్లు, పిల్లల చదువులు మరియు తన కుటుంబం నడపడానికి ఈ రోజులలో ఎక్కువ మొత్తంలో ఖర్చవుతుంది. రిటైర్ అయ్యాక కూడా బెనిఫిట్స్ రావడానికి సంవత్సరాలు గడుస్తుంది అంటే ఇది ఘోరమైన పరిస్థితి అన్నారు. ఇక ఎన్ని సంవత్సరాలకు ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందో సీఎం గారే చెప్పాలి. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలోనే భాగమే అని ముఖ్యమంత్రి గ్రహించాలి ఒకవేళ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సమ్మెకు పిలుపునిస్తే ఆ మాత్రం ఆదాయం కూడా రాదు అని కనీస అవగాహన లేకుండా మాట్లాడడం ఎంత మాత్రం సమంజసం కాదు కావున ఉద్యోగ ఉపాధ్యాయులకు తక్షణమే పి ఆర్ సి ని ప్రకటించి ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

## బేతాళపాడులో ఘనంగా ముత్యాలమ్మ జాతర

**-బోనమెత్తిన మహిళలు**

జూలూరుపాడు, మార్చి 16 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని బేతాళ పాడు గ్రామంలో ముత్యాలమ్మ( గ్రామ దేవత) జాతర ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులంతా సమిష్టిగా గ్రామ దేవతకు నాభి శిలా( బొడ్రాయి) కు ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తారు బోనాలు నెత్తిన పెట్టుకొని ప్రదర్శనగా గ్రామ దేవత వద్దకు చేరుకొని బోనాలు సమర్పించారు తాము కోరిన కోరికలు తీర్చినందుకు గ్రామదేవతకు మొక్కులు చెల్లించుకున్నారు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి..

**- కుమ్మరులు ఆర్థికంగా ఎదగాలి...**

పాల్వంచ టౌన్, మార్చి 16 (ప్రభాతవార్త):



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని కుమ్మరులు ఆర్థికంగా ఎదగాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు బాడిషా శంకర్రావు అన్నారు. అన్నపురెడ్డిపల్లి గ్రామంలో కుంభార్ సశక్తి కరణ్ కుమ్మరుల కులవృత్తుల శిక్షణా తరగతులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరానికి అర్హులైన కుమ్మరులు పాల్గొని సర్టిఫికెట్లను పొందాలని సూచించారు. ఆరోగ్యానికి ఉపయోగపడే మట్టి పాత్రలను ప్రజలు వినియోగించి కుమ్మరి కులవృత్తిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరంపల్లి సత్యనారాయణ, అన్నపురెడ్డి పల్లి మండల కుమ్మరి సంఘం అధ్యక్షులు నాగరాజు, నాయకులు రాధారపు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏకేఐఎంఎస్ మహా సభలను జయప్రదం చేయాలి

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త



ఈ నెల 21, 22, 23వ తేదిలలో మహారాష్ట్రలో జరుగు ఏఐకేఎంఎస్ 3వ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు మొగిళి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి మోడి మేకిన్ ఇండియా నిదాన నిర్ణయం జరిగి 10 సంవత్సరాలు నిండిపోయాయని, ఈ కాలంలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వ్యతిరేకించాలని మధ్య భారతంలో ఆదివాసీలపై జరుగుతున్న దమనకాండకు నిరసనగా జరిగే ఈ సభలను జయప్రదం చేయాలని రైతులను ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆరెల్లి కృష్ణ, సీపీఐఎంఎల్ ఎడ్డి వరంగల్ జిల్లా ఆబర్ల రాజన్న, ఏఐకేఎంఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు కొమ్ముక రవి, సంపత్, సుమన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నాయకుల పరామర్శ

నెక్కొండ, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కొయ్యల సాయిలు అనారోగ్యంతో మృతిచెందగా నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్‌లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళ్లర్పించారు. ఈ పరామర్శలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, సీతారాంపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి కొండల్‌రెడ్డి, జక్కుల రాజు, కోల వెంకన్న, జక్కుల రవి, అల్లం రాజ్‌కుమార్, కుక్కల నాగరాజు, నివాళ్లర్పించారు.

## మార్వెల్ హోమ్స్ వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ

**- పాల్గొన్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, మార్చి 16 (ప్రభాతవార్త):




పాల్వంచ పట్టణ పరిధిలోని కొమ్ముగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన మార్వెల్ హోమ్స్ వెంచర్కు చెందిన బ్రోచర్ ఆవిష్కరణలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్వంచ మున్సిపల్ కమీషనర్ సుజాతతో కలిసి ప్రారంభించారు. పాల్వంచ పట్టణానికి చెందిన చావా రమణ, ఎర్రగుంట సాంబశివరావు, శివ బాలరెడ్డి, కొత్తగూడెంకి చెందిన బోగా సంపత్, బోగా శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంచర్ బ్రోచర్ ఆవిష్కారణ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... వెంచర్ భాగస్వాములు గృహ యజమానులకు నాణ్యమైన విల్లాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుగుణ గార్డెన్స్ అధినేత కొత్తా వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కోండం వెంకన్న, పైడిపల్లి మహేష్, షేక్ చాంద్ పాషా, షేక్ షఫి తదితరులు పాల్గొన్నారు.

## కోటి 68 లక్షల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

**- మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

చంద్రుగొండ ప్రభాతవార్త :



అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చంద్రుగొండ మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించి రూ కోటి 68 లక్షల పనులకు శంకుస్థాపనలు చేశారు. చంద్రుగొండలో విస్తృతంగా పర్యటించిన ఆయన ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు, శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా 36 పనులకు గాను ఒక కోటి 68 లక్షల రూపాయల నిధులు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అవ్వడం జరిగిందన్నారు. చంద్రుగొండలో 17 పనులకు గాను రూ 82 లక్షలు, గానుగపాడు లో 2 పనులకు గాను రూ ఐదు లక్షల 50 వేలు, మద్దుకూరులో 7 పనులకు గాను రూ 30 లక్షల 50 వేలు, పోకలగూడెం లో సీసీ రోడ్డుకి రూ ఐదు లక్షలు, రావికంపాడు లో 3 పనులకు గాను రూ 15 లక్షలు, రేపల్లెవాడలో 2 పనులకు గాను రూ 10 లక్షలు, తిప్పనపల్లిలో 4 పనులకు గాను 20 లక్షల రూపాయలు, నిధులు మంజూరు అవ్వడం జరిగిందన్నారు. ఈ పనులను త్వరితగతిన వేగంతో పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మాట మార్చడం మడమ తిప్పడం తనకు అలవాటు లేదన్నారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాలోత్ బోజ్యా నాయక్, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, తుమ్మలపల్లి సురేష్, బిక్షమయ్య, దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, చాపలమడుగు లక్ష్మణ్, చాపలమడుగు ప్రసాద్, సారేపల్లి శేఖర్, యువజన అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, గుగులోతు బాబు, బి కోటేశ్వరరావు, అన్వర్, ఇమ్రాన్, వసీం, షబ్బీర్, రామారావు, బుంగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్యను కలిసిన కొత్వాల

పాల్వంచ టౌన్, మార్చి 16 (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం రాత్రి భద్రాచలంలోని పొదెం కార్యాలయంలో కలిసిన కొత్వాల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు. ఈ సందర్భంగా డీసీసి అధ్యక్షులను కొత్వాల శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెడ్పీ టీ సి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు బాదార్ల జోషి, బాలినేని నాగేశ్వరరావు, గంధం నర్సింహారావు, ఉండేటి శాంతివర్ధన్, బండి ఉదయ్, బానోత్ బాలాజీ, ఎలికా వెంకట్రావు, భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు ఓర్వలేకే బిఆరెస్ నిందారోపణలు

**- బిఆర్ఎస్ శవయాత్ర, దిష్టి బొమ్మ దగ్ధం**

**- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, మార్చి 16 (ప్రభాతవార్త):



తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ పార్టీ నిందారోపణలు చేస్తున్నదని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల అసెంబ్లీలో దళితుడైన స్పీకర్ ను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తీళిళీ దిష్టి బొమ్మకు శవ యాత్ర చేశారు. దిష్టి బొమ్మను దగ్ధం.. చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... గతంలో తీళిళీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రీదిళి రుణమాఫీ చేస్తానని వాగ్దానాలు చేసి, కనీసం వడ్డీలు కూడా మాఫీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే దఫా 2 లక్షల రుణ మాఫీ చొప్పున 21 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, బాలినేని నాగేశ్వరరావు, నల్లమల్ల సత్యం, గంధం నర్సింహారావు, షేక్ చాంద్ పాషా, కాపర్తి వెంకటాచారి, కాపా శ్రీను, డిష్ నాగేశ్వరరావు, వాసుమల్ల సుందర్ రావు, రాములు నాయక్, ధర్మసోత్ ఉందెర్ నాయక్, మస్నా శ్రీను, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ షఫి, మురారి పద్మ, మహ్మద్ రఫీ, వేము రాంబాబు, బుశెట్టి సాంబయ్య, జల్లారపు నాగేశ్వరరావు, అబ్దుల్, షఫి, కళ్యాణ్, బండి ఉదయ్, జూపూడి ప్రభాకర్, జమాల్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి




నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త

అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఓంకార్ భవన్‌లో డివిజన్ కార్యదర్శి ఎండి.రాజాసాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి శాఖ కార్యదర్శి నుండి పార్టీ సభ్యులు కృషి చేయాలన్నారు. పార్టీ విచ్ఛిన్నకర శక్తుల పట్ల, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి. వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రజా ద్రోహుల నుండి పార్టీని కంటికి రెప్పలా కార్యకర్తలను కాపాడుకోవాలన్నారు. నేడు సమాజంలో ప్రజలు అనేక సమస్యలతో విలవిలలాడుతున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలను లేవనెత్తాలన్నారు. బూర్జువ, దోపిడి పాలకవర్గాలు అధికారంలో ఉన్నంత కాలం పేద ప్రజల సమస్యల పరిష్కారం కావని ప్రత్యామ్నాయంగా ప్రజలు కమ్యూనిస్టు ఉద్యమాలవైపు రావాలన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కనపెట్టి అధికార విపక్షాలు అసెంబ్లీలో కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య, కన్నం వెంకన్న, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, ఎండి మాషుక్, దామ సాంబయ్య, గాజుల వెంకటయ్య, గణిపాక బిందు, కర్నె సాంబయ్య, బుడిమె సురేందర్; బత్తిని కుమారస్వామి, అనుమాల రమేష్, గటిక కోటేశ్వర్, కుక్కల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాపాలన ఏర్పాటులో పీపుల్స్ మార్చ్ దే కీలక భూమిక

- "సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

మధిర మార్చి 16 ప్రభాతవార్త :



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజా పాలన ఏర్పాటులో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నిర్వహించిన పీపుల్స్ మార్చ్ కీలక భూమిక పోషించిందని నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పీపుల్స్ మార్చి పాదయాత్ర ప్రారంభించి రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా మధిర నియోజకవర్గ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కమిటీ అధ్యక్షుడు కిషోర్ నేతృత్వంలో శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. తొలు త ఇటీవల మృతి చెందిన డిప్యూటీ సీఎం వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్,ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆదిమూలం శ్రీనివాసరావు లకు నివాళులర్పించారు. 2023మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి గ్రామంలో ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర..108 రోజులపాటు విజయవంతంగా కొనసాగి ఖమ్మంలో ముగిసిందన్నారు. ఈ పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పదేళ్లపాటు స్తబ్దతగా ఉన్న కాంగ్రెస్ శ్రేణుల్లో, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల్లో సరికొత్త ఊపు తీసుకువచ్చిందన్నారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని, పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన అనేక ప్రాంతాల ప్రజలు ప్రత్యేకించి ఆదివాసీలు గిరిజనలు, పేద బడుగు బలహీన వర్గాలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచాయి అన్నారు. ఆనాడు పాదయాత్ర సందర్భంగా భట్టి విక్రమార్క ప్రజల నుండి తెలుసుకున్న స్వీయంగా పరిశీలించిన అనేక అంశాలను క్రోడీకరించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను 6 గ్యారంటీల పథకాన్ని రూపొందించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నదన్నారు. నాటి పీపుల్స్ మార్చ్ ఫలితమే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, పట్టణ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, నాయకులు రంగా హనుమంతరావు, దారా బాలరాజు, మొండితోక సుధాకర్,ఏఎంసి డైరెక్టర్ అద్దంకి రవికుమార్, తూమాటి నవీన్ రెడ్డి, దుంప వెంకటేశ్వర రెడ్డి, కోరంపల్లి చంటి, పోచేపల్లి సురేష్, షేక్ ఫయాజ్, కోన ధని కుమార్, కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్ కుమార్, నిడమనూరు వంశీకృష్ణ, పత్తేపరపు సంగయ్య, అల్లాడి గోపాలరావు, మైలవరపు లక్ష్మీ స్వాతి, చక్రి, షేక్ జహంగీర్, తలుపుల వెంకటేశ్వర్లు, మోదుగు బాబు, మాగం ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నెక్కొండ, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన తాగిరాల రమాదేవి-యాకాంభ్రంరెడ్డి దంపతుల కూతురు కృష్ణారెడ్డి-సుహాసినిల వివాహ వేడుకలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ రావుల హరీష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, సీనియర్ నాయకులు ఆవుల శ్రీనివాస్, బండి శివకుమార్, సాయికృష్ణ, దొంగల వేణు, కనపర్తి రమేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులకు పెద్ది ఆశీర్వాదం

నెక్కొండ, మార్చి 16, ప్రభాతవార్త



మండల కేంద్రంలో లావుడ్యతండాలో జరిగిన వివాహ వేడుకకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, కొమ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేష్, హరికిషన్, కారింగుల సురేష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి పాటుపడండి

-ఆర్‌డిఎంఎ శాహిద్‌మసూద్

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త

పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి పాటుపడాలని మున్సిపల్ శాఖ ఆర్‌డిఎంఎ శాహిద్‌మసూద్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కమీషనర్ జోనా అధ్యక్షతన వహించగా శాహిద్‌మసూద్ మాట్లాడుతూ 2024- 25 సంవత్సరానికి సంబందించి ఇంటిపన్ను, నల్లా పన్నులు, ట్రేడ్ లైసెన్స్ పన్నులు సకాలంలో చెల్లించాలని, అదేవిధంగా ఎల్‌ఆర్‌ఎస్‌పై ప్లాట్ల యజమానులకు అవగాహన కల్పించి కట్టించాలన్నారు. మొండిబకాయిలు ఉన్న వారి నుంచి పన్నులను త్వరితగతిన కట్టించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. మున్సిపల్ సిబ్బంది, తదితర అధికారులు పాల్గొన్నారు.



## అధికారుల ఆదేశాలు భేఖాతరు

-కొనసాగుతున్న అక్రమ నిర్మాణ పనులు

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త



పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు 121 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాన్ని నిలిపి వేయాలని స్థానిక రెవిన్యూ అధికారులు ఆదేశాలు జారిచేసినప్పటికి నిర్భయంగా పనులు కొనసాగుతూనే ఉన్నాయి. 121 సర్వే నెంబర్‌లో 11 గుంటల ప్రభుత్వ భూమిలో ఓ ప్రభుత్వ ఉద్యోగి నిబంధనలకు విరుద్దంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. స్థానిక భూపోరాట కమిటి బాధ్యులు మంద ప్రకాష్ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా తహసీల్దార్ రాజేష్ అట్టి అక్రమ నిర్మాణాన్ని పరిశీలించి ఇది ప్రభుత్వ భూమి అయినందున ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఆదేశాలు జారి చేశారు. అయినప్పటికి ఆ ప్రభుత్వ ఉద్యోగి అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి అండదండలతో ఇంటి నిర్మాణం చేపడుతున్నారని భూపోరాట కమిటి బాధ్యులు ఆరోపిస్తున్నారు. అధికారులు చెప్పినప్పటికి అక్రమ నిర్మాణాన్ని కొనసాగించడం అధికార పార్టీ నాయకుడికి తగదని ఇప్పటికైనా అధికారులు ఇంటి నిర్మాణాన్ని అడ్డుకోవాలని లేకుంటే భూపోరాట కమిటి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని మంద ప్రకాష్ హెచ్చరించారు.

## డివిజన్ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నిక

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త



ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ నర్సంపేట డివిజన్ స్థాయి కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా దొట్ల హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా తోటకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా శివకుమార్, లక్ష్మినారాయణ, కార్యదర్శులుగా రంజిత్, నవీన్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక సుభాష్, నగేష్, వెంకన్న, మల్లేష్, వీరన్న, అశోక్, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, మార్చి 16, ప్రభాతవార్త

మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన బొంతల సాయికుమార్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఆదివారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్‌లు నారాయణరెడ్డి, మోడెం విద్యాసాగర్, ఎన్‌ఆర్‌ఐ శానబోయిన రాజ్‌కుమార్, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, నగనబోయిన తిరుపతియాదవ్, మోహన్‌రావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకగ్రాండ్ హోటల్‌ను ప్రారంభించి ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త



పట్టణంలోని ద్వారకగ్రాండ్ హోటల్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను హోటల్ యజమాన్యం మెమోంటో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి

**-ప్రతి హామీ అమలు చేస్తాం**
**-నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు**
**-వైద్యంపై ప్రత్యేక దృష్టి**
**-బిఆర్ఎస్ ఆరోపణలు సరికాదు**
**-సంక్షేమానికి పెద్దపీట**
**-మంత్రి పొంగులేటి**

**ఇల్లందు, మార్చి 16, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇల్లందు పట్టణ, మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సాధించింది అన్నారు. ప్రధానంగా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నదని స్పష్టం





చేశారు. ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ చేస్తున్న అసత్య ఆరోపణలు సరికాదని సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని ఆరోపించారు. పైగా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పడవేసిన ఘనత ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అప్పుల వల్ల తమ ప్రభుత్వం అనేక ఇబ్బందులు పడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నదని తెలిపారు. ప్రాజెక్టుల పేరుతో రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. పేదలలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామన్నారు. రాబోయే కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపనకు 58 నియోజకవర్గాలలో రూ. 11,600 కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇల్లందు మండలంలోని పూబెల్లి గ్రామంలో మంజూరైన 83 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించి భూమి పూజ నిర్వహించామని తెలిపారు. పూబెల్లి గ్రామం నందు శంకుస్థాపన చేసి సుమారు 83 ఇళ్లను పైలెట్ ప్రాజెక్టుకింద అందించడం సంతోషకరమన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు పెట్టిన వెనకడుగు వేయకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుని రాబోయే కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇల్లులు కట్టే విధంగా చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అదేవిదంగా సుమారుగా రూ. 37.52 కోట్లతో నిర్మించనున్న వంద పడకల ప్రభుత్వ వైద్యశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన, గిరిజన, బిసి, రైతుల అభివృద్ధి, పేదవాడికి చేసే సహాయంలో వెనకడుగు వేయకుండా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మించనున్నట్లు తెలిపారు. మండలంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి బోయి తండా వరకు రూ.1.50 కోట్లు, రొంపేడు చెక్ పోస్ట్ నుండి మిట్టపల్లి వరకు రూ.3 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి మామిడి గుండాల వరకు రూ.4.46 కోట్లతో బీటు రోడ్లు, ప్రత్యేక మరమత్తు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిసిహెచ్ఎస్ డా. రవిబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం ఆర్డీఓ మధు, ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు, టేకులపల్లి సీఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, దొడ్డ డానియల్, పులి సైదులు, చిల్లా శ్రీనివాస్, గోచికొండ సత్యనారాయణ, గోచికొండ శ్రీదేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ గిరిజనులకు శుభవార్త ..!

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించిందని, ఈ పథకం కింద గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికలను ఆమోదించడం జరిగిందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు ఖమ్మం జిల్లాలో ఉన్న అర్హత మరియు ఆసక్తిగల గిరిజన నిరుద్యోగులు ఓబీఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ హెచ్‌టీటీపీఎస్://టీజీవోబీఎంఎంఎస్‌న్యూ.సీజీజీ.జీవోవి.ఇన్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని, అర్హత ప్రమాణాలు పథకాలు మరియ ఇ త ం వివరములుహెచ్‌టీటీపీఎస్://టీజీవోబీఎంఎంఎస్‌న్యూ.సీజీజీ.జీవోవి.ఇన్ వెబ్ సైట్ నందు పొందుపరచబడినవని, ఈ నమోదు ప్రక్రియ ఈనెల 17 నుండి వచ్చేనెల 5వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ప్రాజెక్టు అధికారి, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం చరవాణి నెంబర్ 94928 06325 మరియు 98485 22 841 నంబర్లకు ఫోన్ ద్వారా తెలుసుకోవాలని లేదా మీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలలో సంప్రదించగలరని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలోని ఎంపీడీవోలు రాజీవ్ యువ వికాసం పథకం గురించి గిరిజన నిరుద్యోగ యువకులకు తెలిసేలా మీ మండల పరిధిలో ముమ్మరంగా ప్రచారం జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.

# రామనామంతో మారుమ్రోగిన భద్రాద్రి

**-నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం**
**-అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని



వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.



# మండల స్థాయి జీకే టాలెంట్ టెస్ట్‌కు అనూహ్య స్పందన

**సారపాక, ప్రభాతవార్త :**

స్థానిక సారపాక లోని బ్రిలియంట్ హై స్కూల్ నందు ఆదివారం నిర్వహించిన మండల స్థాయి జీకే టాలెంట్ టెస్ట్ కు అనూహ్య స్పందన లభించింది. మండలంలోని వివిధ పాఠశాలల నుండి 3వ తరగతి నుండి 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు, ఈ సందర్భంగా బ్రిలియంట్ స్కూలు కాలేజ్ చైర్మన్ డాక్టర్:బి ఎన్ ఆర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వారిలో ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించామన్నారు ముమ్ముందు పోటీ పరీక్ష లు రాయబోవు విద్యార్థులకు మాథ్స్, సైన్స్, సబ్జెక్టులో ఇంకా ఎక్కువ పట్టు సాధించేలా ఈ పరీక్ష ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యార్థులు క్రమశిక్షణ తో చదువుకొని ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని తమ పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు ఈ టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అంగరంగ వైభవంగా జరిగే బ్రిలియంట్ స్కూల్ డే రోజున ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం చేయబడును అని డా.బిఎన్ ఆర్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# దళిత నాయకులను అవమానించడం బిఆర్ఎస్‌కు అలవాటే

## అసెంబ్లీ స్పీకర్‌ను అగౌరవ పరచడం దారుణం జిల్లా కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

దళిత నాయకులను ప్రజాప్రతినిధులను అవమానపరచడం బి ఆర్ ఎస్ పార్టీకి ఆ పార్టీ అగ్ర నాయకులకు అలవాటేనని రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్, మహిళ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య, టిపిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం పేర్కొన్నారు.ఇటీవల అసెంబ్లీలో బి ఆర్ ఎస్ శాసనసభ్యుడు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ సభాపతి గడ్డం ప్రసాద్ రావు పట్ల మర్యాదగా వ్యవహరించడాన్ని ,ఏక వచనంతో సంబోధించడాని నాయకులు తీవ్రంగా ఖండించారు. బి ఆర్ ఎస్ అధికారాన్ని కోల్పోయినప్పటికీ అహంకారాన్ని మాత్రం విడిచిపెట్టలేదని వారు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా,అమర్యాదగా అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారు అన్నారు . అందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పాత బస్టాండ్ సెంటర్ లో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు,శ్రేణులతో కలిసి కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డి ల దిష్టి బొమ్మలు దగ్ధం కార్యక్రమం నిర్వహించారు , రాష్ట హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ లు



మాట్లాడుతూ మొన్న శాసనసభలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల శాసనసభ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని,దళితులను అనేక రకాలుగా మోసం చేసిన బి ఆర్ ఎస్ నాయకులు ఇకనైనా వారి ధోరణి మార్చుకోవాలని హితవు పలికారు. రాయల నాగేశ్వరరావు ,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,మాట్లాడుతూ గతంలో శాసనసభ సభ్యులు సంపత్ కుమార్ ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని, లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లును పాస్ చేసిన మీరాకుమార్ తెలంగాణకు వచ్చి కె సి ఆర్ ను అపాయింట్ మెంట్ అడిగితే ఇవ్వకపోగా, నేరెళ్ల దళితులను పరామర్శించడానికి వెళ్లిన మీరా కుమార్ ని,రాష్ట్ర నాయకులను అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. దీన్నిబట్టి దళిత ప్రజాప్రతినిధులు నాయకుల పట్ల ఆ పార్టీకి ఉన్న గౌరవం ఏమిటో అర్థం చేసుకోవచ్చు అన్నారు.మొన్న శాసనమండలి సభ్యులు జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ ను అవమాన పరచే విధంగా మాట్లాడితే అలా మాట్లాడకూడదు అని చెప్పవలసిన ఆ పార్టీ అగ్ర నాయకులు జగదీశ్వర్ రెడ్డి చర్యను సమర్థించడం దారుణం అన్నారు .జగదీశ్వర్ రెడ్డి నూటికి కళ్లెం వేయాలని, లేని పక్షంలో మా అధినాయకత్వం చూస్తూ ఉరోకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,నగర ఓబీసీ, మైనారిటీ లీగి సెల్,అద్యక్షులు బాణాల లక్ష్మణ్,షేక్ అబ్బాస్ భేగ్ శంకర్ నాయక్,కార్పొరేటర్లు లాకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్,చామకురి వెంకటనారాయణ,మండడపు లక్ష్మీ మనోహర్, బండి నాగేశ్వరరావు,వాసీం, భూక్యా సురేష్ నాయక్, నూకారపు వేంకటేశ్వరరావు, పర్వత శ్రీనివాస్,భీరెడ్డి రమేష్, కాసిన్ని శ్రీనివాస్, సాదె శంకర్, యాస బోయిన శ్రీశైలం,మహమూద్, యశ్వంత్ , నాయకులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ తెగలకు స్వయం ఉపాధి అవకాశాలు

**ఖమ్మం మార్చి 16, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించిందని,ఈ పథకం కింద గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికలను ఆమోదించడం జరిగిందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు ఖమ్మం జిల్లాలో ఉన్న అర్హత మరియు ఆసక్తిగల గిరిజన నిరుద్యోగులు హెచ్‌టిటిపిఎస్:// టిజివోబిఎమ్ఎమ్ఎస్‌న్యూ.సిజిజి.గౌట్.ఇన్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చుని,అర్హత ప్రమాణాలు పథకాలు మరియు ఇతర వివరములు హెచ్‌టిటిపిఎస్:// టిజివోబిఎమ్ఎమ్ ఎస్.సిజిజి.జివోవి.ఇన్ వెబ్ సైట్ నందు పొందుపరచబడినవని, ఈ నమోదు ప్రక్రియ ఈనెల 17 నుండి వచ్చేనెల 5వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు.మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ప్రాజెక్టు అధికారి, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం చరవాణి నెంబర్ 94928 06325 మరియు 98485 22 841 నంబర్లకు ఫోన్ ద్వారా తెలుసుకోవాలని లేదా మీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలలో సంప్రదించగలరని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలోని ఎంపీడీవోలు రాజీవ్ యువ వికాసం పథకం గురించి గిరిజన నిరుద్యోగ యువకులకు తెలిసేలా మీ మండల పరిధిలో ముమ్మరంగా ప్రచారం జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.

## జిల్లా న్యాయ సేవ సంస్థ సభ్యుడిగా మందడపు

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**





ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులుగా సీనియర్ న్యాయవాదులు మందడపు శ్రీనివాసరావు, పి. సంధ్యారాణి మరియు సామాజిక కార్యకర్త డాక్టర్ డి పూర్ణ చంద్ర రావు లను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయ సేవాధికరణల చట్టం ప్రకారం జిల్లా న్యాయ సేవ సంస్థ అధ్యక్షులుగా జిల్లా జడ్జి ఉండగా జిల్లా కలెక్టర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ప్రభుత్వ న్యాయవాదులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా కొనసాగుతారు. వీరితోపాటు ప్రముఖ సామాజిక కార్యకర్త, ప్రముఖ న్యాయవాది మరియు న్యాయ సేవా సంస్థల కార్యకలాపాలపై ఆసక్తి ఉన్న ప్రముఖులను సభ్యులుగా నియమిస్తారు. ఈ కేటగిరీలలోని ప్రస్తుతం సభ్యులను రాష్ట్ర హైకోర్టు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వీరు రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశాలలో వీరు జిల్లా జడ్జి, కలెక్టర్ ఎస్పీ లతోపాటు సభ్యులుగా పాల్గొంటారు.

## సమాజ నిర్మాణానికి సాంస్కృతిక రంగం పాత్ర విశేషమైనది

**ఖమ్మం కల్చరల్ మార్చి 16 ప్రభాతవార్త:**

నెల నెలా... వెన్నెల 92 వ నెల కార్యక్రమం భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు అలరించింది. ఈ కార్యక్రమంలో జరిగిన సభలో ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర నేత నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి సమాజం ముందడుగు వేయడానికి సాంస్కృతిక రంగం యొక్క పాత్ర గొప్పదని స్వాతంత్రోద్యమం కానీ ఆ తర్వాత క్రమంలో జరిగిన అనేక ఉద్యమాలకు సాంస్కృతిక రంగం యొక్క కృషి అద్భుతమని అన్నారు. వాటి పునాదులే నేటి అభ్యుదయ ప్రజాస్వామిక నేపథ్యానికి ఖమ్మం జిల్లా ప్రత్యేకతను ఇనుమడింప చేయడానికి పునాదిగా ఉన్నాయని అన్నారు ఆ సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తూ ఇటువంటి అభ్యుదయకర కార్యక్రమాలు నిర్వహిస్తున్న నెలనెలా వెన్నెల లాంటి కార్యక్రమాలు గొప్పవని అన్నారు వెన్నెల కురిస్తే వెలుగు వచ్చినట్లు మన మెదడులలో అభ్యుదయ భావజాలాన్ని చైతన్యవంతమైన నాటక రంగాన్ని



మనందరికీ అందిస్తున్న ఈ నెల నెలా.. . వెన్నెల పండు వెన్నెలలాగా కురియాలని అభిలాషించారు. ప్రస్తుతం సాంస్కృతిక రంగంలో కూడా కలుషిత సాంస్కృతిక విచ్ఛిన్నకర శక్తులు వచ్చి ప్రజాస్వామ్య అభ్యుదయ విలువలకు నష్టం చే చేయచూస్తున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో వెన్నెల లాంటి అభ్యుదయకర సాంస్కృతిక వైభవం పరిఢవిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులు కురివెళ్ల ప్రవీణ్ మిత్ర గ్రూప్ చైర్మన్. ఎం ఏ జబ్బార్ ఆవాజ్ రాష్ట్ర నాయకులు. పాల్గొని ప్రసంగించారు సభకు ముందు నెల నెలా... వెన్నెల ప్రధాన బాధ్యులు మోటమర్రి జగన్మోహన్ రావు సహధర్మచారిని మోటమర్రి ఇందిరా గారి చిత్రపటానికి పూలమాలలు వేసి

## 15 రోజుల్లో వంద శాతం టాక్స్ వసూలు చేయాలి

### ఆర్ ఓ, ఆర్ ఐ లు, బిల్ కలెక్టర్లతో అసిస్టెంట్ కమిషనర్ రివ్యూ

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 16 ప్రభాతవార్త**



ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం అసిస్టెంట్ కమిషనర్ బిల్ కలెక్టర్లు తో రెవెన్యూ కలెక్షన్ మీద రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ రివ్యూ మీటింగ్ లో ఇప్పటివరకు ళి। !! బిల్ కలెక్టర్లు వారికి సంబంధించిన రెవెన్యూ వార్డులో ఎంత కలెక్ట్ చేశారు,ఇంకా ఎంత కలెక్ట్ చేయాల్సి ఉంది గత సంవత్సరం నుంచి కట్టకుండా ఎన్ని ఉన్నాయి? పెద్ద భవనాలుగు టాక్స్ కట్టాల్సి ఎన్ని ఉన్నాయి అనేది బిల్ కలెక్టర్ వారిగా అడిగి తెలుసుకున్నారు. మిగిలిన సమయం 15 రోజులే ఉన్నందున టాక్స్ కలెక్షన్ వేగవంతం చేయడానికి ఇంకా ఏమేం కార్యక్రమం చేయొచ్చు అనేది చర్చించారు ఇప్పటిదాకా రెడ్ నోటీసెస్ ఎన్ని ఇచ్చారు.ఎన్ని ట్యాక్స్ కట్టని భవనాలకు కులాయి కలెక్షన్ ఎన్నిటికి తొలగించారు అనే వివరాలను అసిస్టెంట్ కమిషనర్ గారు అడిగి తెలుసుకోవడం జరిగింది బిల్ కలెక్టర్లు మరియు వారికి ఇచ్చినటువంటి వార్డ్ ఆఫీసర్లు అందరూ వారి డివిజన్లో ప్రతి ఒక్క ఇంటికి తిరుగుతూ వారు కట్టవలసిన టాక్స్ వివరిస్తూ టాక్స్ వసూలు చేయాలని ఎవరైతే వారి డ్యూటీలు సక్రంగా చెయ్యరో వారి మీద శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయని అందువల్ల ఎవరి రెవెన్యూ డివిజన్ లో వారు వారికి ఇచ్చినటువంటి టార్గెట్ ను 100!! పూర్తి అయ్యేలా కార్యచరణ చేసుకొని టాక్స్ కలెక్షన్ చేయాలని ఆదేశించారు.

# సేవలు ప్రశంసనీయం



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16॥

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ ప్రాజెక్టు మేనేజర్‌గా పనిచేసి మందమర్రి ఏరియాకు ఏజెంట్‌గా పదోన్నతిపై వెళ్తున్న దండమూడి రాంబాబును ఏరియా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పదోన్నతిపై వెళ్తున్న దండమూడి రాంబాబు ఏరియాలో అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు బి. పవన్ కుమార్, రాజ్‌కుమార్, రాము, గఫూర్, వినోద్. దేవకాంత్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**-పినపాక ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16॥



మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని పూలమార్కెట్ ఏరియా మజీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసదీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయతకు, మత సామరస్యానికి నిదర్శనం అన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రుల దిష్టి బొమ్మలు దహనం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16॥



స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి, కేటీఆర్‌ల దిష్టి బొమ్మలను ఆదివారం మణుగూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ మాట్లాడుతూ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయాలన్నారు. తక్షణమే కేటీఆర్ స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ రుణమాఫీ చేయాలి

**- ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16॥




రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సంపూర్ణ రుణ మాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 19న పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జనరల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు, పెద్ద సంఖ్యలో రైతు సంఘం నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చంద్ర అరుణ్‌కుమార్, సీపీఐ మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్, పొందె కుటుంబరావు,కమటం సురేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణలో లోపాలు సరిదిద్దాలి

**- ఎమ్మార్పీఎస్ మణుగూరు ఇన్‌చార్జి కొమ్ము హుస్సేన్ మాదిగ**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16॥

ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి



ఆమోదం తెలిపి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ అర్హత ఫలితాలు ప్రకటించాలని,ఎస్సీ వర్గీకరణంలో ఉన్న లోపాలు సరిదిద్దాలని మణుగూరు మండల ఎమ్మార్పీఎస్ ఇంఛార్జీ కొమ్ము హుస్సేన్ మాదిగ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఎస్సీల వర్గీకరణను మూడు గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీ నాలుగు గ్రూపులుగా విభజించాలన్నారు. 30 ఏళ్లగా సుదీర్ఘమైన పోరాటం చేస్తున్నమని మా ఆకాంక్ష నెరవేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాదిగలు బొందపెడుతారని అన్నారు. మహాజననేత, పద్మశ్రీ మందకృష్ణమాదిగ పిలుపులో భాగంగా రిలే దీక్షల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్యాల రజిత మాదిగ, మోదుగ వెంకటేశ్వర్‌రావు మాదిగ, రాజు మాదిగ, ఆరా కనకయ్య మాదిగ, ఉసికెల కొండయ్య మాదిగ, మందా కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మా నాయకులను విమర్శిస్తే ఊరుకునేది లేదు

**- దమ్ముంటే ఆధారాలతో నిరూపించి మాట్లాడు**

**- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

కరకగూడెం, ప్రభాతవార్త:

మా అభిమాన నాయకులు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నూతన వాహనం ఫార్చునర్ కొనుగోలు చేసిన సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించగా, సోషల్ మీడియా వేదికగా పినపాక మండలం అమరారం గ్రామానికి చెందిన కాయం శేఖర్ అనే వ్యక్తి ఇష్టం అయినా రీతిలో మా నాయకులను విమర్శిస్తే ఊరుకునేది లేదని, దమ్ముంటే తాను చెప్పినట్లుగా ఆధారాలతో నిరూపించి మాట్లాడాలని కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో నిత్యం ప్రజలతో మమేకమై ఉంటున్న మన నాయకులపై బురద చల్లుతూ, అవహేళన చేస్తూ కించపరిస్తూ మాట్లాడితే మంచిది కాదని, వదిలేది లేదు ఖబర్దార్ అన్నారు. అదేవిధంగా మా నాయకులు ఎవరు ఎటువంటి వారో ప్రజలకి మొత్తం తెలుసని మరొకసారి తెలియజేశారు.




## మణుగూరు ప్రెస్ క్లబ్ క్రికెట్ టీం ఘన విజయం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 16॥



మణుగూరు పట్టణం నేతాజీ గ్రౌండ్ నందు ఆదివారం ఉదయం గవర్నమెంట్ డాక్టర్స్ వర్సెస్ మణుగూరు ప్రెస్ క్లబ్ టీం మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరిగింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ప్రెస్ క్లబ్ టీం నర్ణిత 10 ఓవర్లలో 112 రన్స్ చేసి ఒకే ఒక వికెట్ కోల్పోంది. అనంతరం బ్యాటింగ్‌కు బరిలోకి దిగిన గవర్నమెంట్ డాక్టర్స్ జట్టు 10 ఓవర్లలో ఆడి ఐదు వికెట్లు కోల్పోయి 81 రన్స్ చేసింది. దీంతో మణుగూరు ప్రెస్ క్లబ్ క్రికెట్ టీం 32 రన్స్ తేడాతో ఘన విజయం సాధించింది. అద్భుతంగా క్రికెట్ మ్యాచ్ ఆడి విజయం సాధించిన ప్రెస్ క్లబ్ టీంకు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పిండిగ వెంకట్, మార్తి శ్రీనివాసరావు, షాబీర్ పాషలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రెస్ క్లబ్ సభ్యులు, గవర్నమెంట్ డాక్టర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ ప్రింటింగ్ ప్రెస్‌ను ప్రారంభించిన ఆదివాసి నాయకులు

పినపాక ప్రభాతవార్త, మార్చి 16:



ఆదివాసి యువతి, యువకులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని,ఏజెన్సీలో ఆదివాసీలు అభివృద్ధి చెందితినే ఏజెన్సీ అభివృద్ధి చెందినట్లని జాతీయ గిరిజన ఆదివాసి సంఘ నాయకులు గొగ్గల రామకృష్ణ దొర అన్నారు.ఈ సందర్భంగా జానపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ ప్రింటింగ్ ప్రెస్ ను ఆదివాసి సంఘ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ట్రైకార్ లోన్లు అధిక సంఖ్యలో ఇచ్చి ఆదివాసి యువతి, యువకుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. వేడుక ఏదైనా, సందర్భం మరేదైనా మీ ఇంటి శుభకార్యాలకు కోరుకున్న రీతిలో నాణ్యతతో కూడిన అద్భుతమైన శుభలేఖలు ప్రింట్ చేయడం జరుగుతుంది అన్నారు.వెడ్డింగ్ కార్డ్స్,ఫంక్షన్ కార్డ్స్, రాజకీయ,వ్యాపార పాంప్లేట్స్,జాతర కరపత్రాలు,స్టిక్కర్ పేపర్స్,విసిటింగ్ కార్డ్స్,బిల్ బుక్స్ వంటి సేవలు తక్కువ ధరలకే లభిస్తుంది అని ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకొని వ్యాపార అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. హోమ్ డెలివరీ చేయబడును కార్యక్రమంలో సంఘం నాయకులు కొమరం శ్రీను, కుర్సం సారయ్య, ధనసరి మూర్తి దొర (అడ్వకేట్), దుబ్బ ముఖేష్, తోలెం అర్జున్, కబ్బాక రమేష్, వాసం సందీప్ కుమార్, కబ్బాక సతీష్, ఏనిక రాము, తోలెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి టెక్నో స్కూల్ వాహనానికి ప్రమాదం

బయ్యారం,మార్చి16,ప్రభాతవార్త:



వంండ ల ంలలోని గంధంపల్లి -కొత్తపేట పంచాయతీ పరిధిలో గాయత్రి టెక్నోస్కూల్ విద్యార్థుల రవాణా కోసం టాటా ఏసి వాహనాన్ని ఉపయోగిస్తున్నారు. శనివారం రాత్రి కొటగడ్డ రోడ్డు సమీపంలో ప్రమాదానికి గురైనట్లు సమాచారం. వాహన ప్రమాద సమయంలో ఎవరెవరు ఉన్నారో తెలియాల్సి ఉంది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. మద్యం మత్తులో వాహనాన్ని నడిపారా, వాహనం ఫిట్‌నెస్ లేక బ్రేకులు ఫెయిల్ అయి మరే ఇతర సమస్యలతో ప్రమాధం చోటుచేసకుందా అనేది తెలియాల్సి ఉంది.

## ముగిసిన వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి16,ప్రభాతవార్త:

ఐదు రోజులుగా కొనసాగిన అనంతాద్రి జగన్నాథ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలో ఆదివారంతో ముగిశాయి. చివరిరోజు మహాపూర్ణాహుతి, చక్ర తీర్థోత్సవం, మహా కుంభ ప్రోక్షణ వసంతోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి చక్రదారాచార్యులు, అర్చకులు విశ్వం, విజయ్‌కుమార్, గౌతమ్, చరణ్, నాయిని ప్రభాకర్‌రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పత్రికా విలువలు కాపాడాలి

**-డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

మరిపెడ,మార్చి16,ప్రభాతవార్త:

విలేఖరులు నాణ్యమైన తాజా వార్తలు అందిస్తూ ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికి మద్య వారధిలా ఉంటూ సేవలు అందించాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మరిపెడలో నూతన ప్రెస్‌క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విలేఖరులు నిత్యం మెరుగైన, నాణ్యమైన ప్రజలకు ఉపయోగపడే తాజా వార్తలను మాత్రమే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, పెండ్లి రఘువీరారెడ్డి, తాజుద్దిన్, ఐలమల్లు, శ్రీపాల్‌రెడ్డి, బిక్షపతి, అఫ్జల్, అప్సర్, శ్రీను, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మూడు శ్రీకుమార్, ఉపాధ్యక్షులు చింత వెంకన్న, ప్రవీణ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి మహేందర్, గండి నాగరాజు, రేఖ అశోక్, శ్రీను, రాజు, రమేష్, ఉపేందర్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఏఐసిసి కోఆర్డినేటర్‌గా ఖాజాగౌస్

ఇల్లందు టౌన్, మార్చి 16, ప్రభాతవార్త:



ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ విభాగానికి నేషనల్ కో ఆర్డినేటర్ గా ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, అల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ను ఆ విభాగ జాతీయ చైర్మన్ సుపాల్ సింగ్ ఖైరా నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఇల్లందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కాజా గౌస్ మోహినుద్దీన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కోఆర్డినేటర్ గా నియమించడం సంతోషకరమన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన ఏఐసీసీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి నాయకుడు కొప్పుల రాజు, టిపిసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ, రానున్న రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.అదేవిధంగా పూర్తిగా గిరిజన ప్రాంతమైన ఇల్లందుకు ఏఐసిసి స్థాయిలో బాధ్యతలు రావడం తనకు సంతోషంగా ఉందన్నారు.

## సోషల్‌మీడియా కోఆర్డినేటర్ నవీన్‌యాదవ్‌కు ఐడికార్డు అందజేత

గార్ల, మార్చి16 ప్రభాతవార్త:



టిపిసిసి సోషల్ మీడియా చైర్మన్, రాష్ట్రచైర్మన్ మన్నే సతీష్‌కుమార్ సహకారంతో మహబూబాబాద్: పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య వారి,వారి చేతుల మీదుగా మహబూబాబాద్ పార్లమెంటు పరిధి గార్లమండల కో-ఆర్డినేటర్ గుడిచుట్టు నవీన్‌యాదవ్ సోషల్‌మీడియా మండల కోఆర్డినేటర్ గుర్తింపుకార్డుతో పాటు ఇన్సూరెన్స్‌కాఫి, డైరిని అందించి అభినందించినట్లు గుడిచుట్టు నవీన్‌యాదవ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమపథకాలను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కార్యకర్తలు ప్రజలవద్దకు వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలు రైతురుణమాఫి, రైతుభరోసా, ఆరుగ్యారంటీలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో కాంగ్రెస్‌పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఈసందర్భంగా ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య,లు సూచించానట్లు ఆయన పెర్కోన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తు, అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకునేలా మావంతు కృషి చేస్తామని, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, టిపిసిసి సోషల్‌మీడియా చైర్మన్, రాష్ట్రచైర్మన్ మన్నే సతీష్ తన సొంతఖర్చులతో రాష్ట్రవ్యాప్తంగా సోషల్‌మీడియా కోఆర్డినేటర్లకు గుర్తింపుకార్డులు, ఇన్సూరెన్స్, డైరీ.లను అందజేయడం విశేషమని అందుకు గుడిచుట్టు నవీన్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా యూత్‌కాంగ్రెస్ నాయకులు షేక్ యాకూబ్‌పాష, ఇల్లందు నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ నాయకులు బాబులాల్, ఎల్లంకి సాయి, రుత్విక్, తదితరులు వారి వెంటున్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఆయుర్వేదంతోనే ఆరోగ్యం

**- ఐఎంసి ప్రతినిధి కోటేశ్వరరావు**

ఇల్లందు అర్బన్, మార్చి16, ప్రభాతవార్త:



సమాజంలో నేడు అనేక కల్తీ వస్తువులతో సహజీవనం చేస్తూ రోగాలు కొనుతెచ్చుకుంటున్నామని, ఈ సమయంలో సమస్త మానవాళికి ఆయుర్వేదంతోనే ఆరోగ్యమని ఐఎంసి ప్రతినిధి స్వర్గం కోటేశ్వరరావు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఆయుర్వేద పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మనం పీలుస్తున్న గాలి, తాగుతున్న నీరు, తింటున్న ఆహార పదార్థాలు కూడా కల్తీ, కెమికల్ మయం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం అనేక రకాల జబ్బులకు కారణం మనం వాడుతున్న వస్తువులు, తీసుకుంటున్న ఆహార పదార్థాలే కారణమని తెలిపారు. నేడు మార్కెట్లో దొరుకుతున్న ప్రతి వస్తు వెనక భాగంలో ఎలాంటి కెమికల్స్ ఉపయోగించి తయారు చేస్తున్నారో గమనించాలన్నారు. వాటి వాడకాన్ని తగ్గించి ఆయుర్వేద వస్తువుల వైపు మన అడుగులు పడాలన్నారు. ఇంట్లో వాడుకుంటున్న 360 వస్తువులతో పాటు సుమారు 150 రకాల జబ్బులకు ఆయుర్వేదంలో మంచి మందులు ఉన్నాయన్నారు. 100 ఆయుర్వేద ఉత్పత్తులతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని వస్తువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయుర్వేద ఉత్పత్తులను వాడి ఆరోగ్యంగా జీవించాలని ప్రజలను కోరారు. అనంతరం ఆయుర్వేద ఉత్పత్తులపై ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎం సి ప్రతినిధులు చల్లోజి శ్రీనివాస్, శ్రీరంగం జయంత్, రాజేష్, రవి, ప్రసాద్, శేఖర్, దానియేల్, మహేందర్ రెడ్డి, రఘుపతి, కిరణ్, వీరన్న, రామాంజనేయులు, నరసింహారావు, పుల్లారావు, సీనియర్ జర్నలిస్ట్ కొత్త వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఆయుర్వేదంతోనే ఆరోగ్యం: ఐఎంసి ప్రతినిధి కోటేశ్వరరావు ఇల్లందు అర్బన్, మార్చి16, ప్రభాతవార్త: సమాజంలో నేడు అనేక కల్తీ వస్తువులతో సహజీవనం చేస్తూ రోగాలు కొనుతెచ్చుకుంటున్నామని, ఈ సమయంలో సమస్త మానవాళికి ఆయుర్వేదంతోనే ఆరోగ్యమని ఐఎంసి ప్రతినిధి స్వర్గం కోటేశ్వరరావు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఆయుర్వేద పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మనం పీలుస్తున్న గాలి, తాగుతున్న నీరు, తింటున్న ఆహార పదార్థాలు కూడా కల్తీ, కెమికల్ మయం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం అనేక రకాల జబ్బులకు కారణం మనం వాడుతున్న వస్తువులు, తీసుకుంటున్న ఆహార పదార్థాలే కారణమని తెలిపారు. నేడు మార్కెట్లో దొరుకుతున్న ప్రతి వస్తు వెనక భాగంలో ఎలాంటి కెమికల్స్ ఉపయోగించి తయారు చేస్తున్నారో గమనించాలన్నారు. వాటి వాడకాన్ని తగ్గించి ఆయుర్వేద వస్తువుల వైపు మన అడుగులు పడాలన్నారు. ఇంట్లో వాడుకుంటున్న 360 వస్తువులతో పాటు సుమారు 150 రకాల జబ్బులకు ఆయుర్వేదంలో మంచి మందులు ఉన్నాయన్నారు. 100 ఆయుర్వేద ఉత్పత్తులతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని వస్తువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయుర్వేద ఉత్పత్తులను వాడి ఆరోగ్యంగా జీవించాలని ప్రజలను కోరారు. అనంతరం ఆయుర్వేద ఉత్పత్తులపై ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎం సి ప్రతినిధులు చల్లోజి శ్రీనివాస్, శ్రీరంగం జయంత్, రాజేష్, రవి, ప్రసాద్, శేఖర్, దానియేల్, మహేందర్ రెడ్డి, రఘుపతి, కిరణ్, వీరన్న, రామాంజనేయులు, నరసింహారావు, పుల్లారావు, సీనియర్ జర్నలిస్ట్ కొత్త వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేసింది కేసీఆర్

ఇల్లందు టౌన్, మార్చ్16, ప్రభాతవార్త:



ఇల్లందు ప్రజలకు 100 పడకల ఆసుపత్రి ని మంజూరు చేసింది గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు నియోజకవర్గంలో చేసిన శంకుస్థాపనలు అన్నీ కూడా బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే సాధించినవెనన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్ లోకి మార్చి అభివృద్ధి చేశామన్నారు. గర్భిణీ స్త్రీల కోసం గైనకాలజిస్టును, కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడే వారికి డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# కేటీఆర్, జగదీష్ రెడ్డిల దిష్టి బొమ్మలు దగ్ధం

**కాటారం, మార్చి 16, ప్రభాతవార్త**

టీపీసిసి పిలుపు మేరకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆదివారం కాటారం మండల కేంద్రంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ దళిత సంఘాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ , జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. జగదీశ్వర్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని ఏకవచనంతో దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డినీ శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.



తెలంగాణ రాష్ట్రనికి దళితులనే ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ఆనాటి నుండి నేటి వరకు దళితులను చిన్న చూపు చూస్తూ వారి స్వార్ధ ప్రయోజనాలకు మాత్రమే వారికి వాడుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో దళిత వర్గాలను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్ళడానికి నిదర్శనమే ఎస్సీ వర్గీకరణ అన్నారు. అగ్ర కులస్తులం అనే గర్వం తో గడ్డం ప్రసాద్ శాసనసభపతిగా ఉండగా అసెంబ్లీ కి రాకుండా దొర అహంకారాన్ని చూపిస్తున్నారనీ, కేసీఆర్ చేస్తున్నటువంటి అహంకారాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గం అధ్యక్షులు చీమల సందీప్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, చీమల రాజు, అబ్దుల్ అజీజ్, శ్రీకాంత్ నాయక్, దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అథ్లెటిక్స్ క్రీడలు ద్వారా ప్రభుత్వ కొలువులు సాధించవచ్చు

**- జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మహిధర్**

దమ్మపేట ఏజెన్సీ మార్చి 16 ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో దమ్మపేట తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో జరగుతున్న జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలను బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ జండా ఊపి పరుగుపందెం ను ప్రారం భించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ అథ్లెటిక్స్ సాధన ద్వారా రాష్ట్ర , జాతీయ పోటిలలో పతకాలు సాధించి తద్వారా ప్రభుత్వ కొలువులు సాదించవచ్చని ,ముఖ్యంగా పోలిస్ ,ఆర్మీ వంటి యూనిఫామ్ ఉద్యోగాలు సాదించటానికి అథ్లెటిక్స్ క్రీడలు చాలా దోహద పడతాయి అన్నారు.అంతేకాక స్కూల్స్, కాలేజీ లో ఫీజికల్, ఎడ్యుకేషన్ టీచర్లు ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు.అథ్లెటిక్ కోచ్ జె .కృష్ణ అద్వర్యం లో జరిగిన ఈ పోటీలకు అథ్లెటిక్ కోచ్ లు జన్ను గిరి ప్రసాద, జె.నాగరాజు, కాలేజీ పీడీ సరిత జిల్లా నలుమూలల నుండి 80 మంది అథ్లెట్ల పాల్గున్నరని , ప్రతిభ చూపిన 20 మంది ని ఎంపికచేశామని వారిని ఈ నెల 23 వ తేదీన హైదరాబాద్ లో జరగనున్న రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు పంపుతామని తెలిపారు.

## మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీష్ రెడ్డి, కేటీఆర్ ల దిష్టిబొమ్మలు దగ్ధం

**దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ నాయకుల నిరసన**

**మహాదేవపూర్, మార్చి 16, ప్రభాత వార్త**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన రెండవ రోజున బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీష్ రెడ్డి, కేటీఆర్ ల దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలలో బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి రాజ్యాంగం బద్ధమైన స్పీకర్ చేర్ని అవమాన పరిచిన జగదీష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని, జగదీష్ రెడ్డి నీ అసంబ్లీ నుండి శాశ్వతంగా ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. బి ఆర్ ఎస్ కి దళితులంటే చిన్న చూపు అని దళిత వర్గాలంటే ఎందుకు ఇంత కోపం అని అన్నారు, ఇప్పటి కైనా తీరు మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ యాదవ్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య, తిరుపతి రెడ్డి, టౌన్ అధ్యక్షులు నయీమ్, సీనియర్ నాయకులు వామన్ రావు, కోట సమ్మయ్య, అశోక్, చిన్న లచ్చయ్య, సమ్మయ్య, శివ రాజు, యూత్ నాయకులు రాజు, దూర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

## స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేలపై చర్యలు చేపట్టాలి

**దళిత స్పీకర్ కు వెంటనే క్షమాపణ చెప్పాలి**

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు భూపెల్లి రాజు**

**కాటారం, మార్చి 16, ప్రభాతవార్త**

దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి, కెటిఆర్ లను మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు భూ పెల్లి రాజు తీవ్రంగా ఖండించారు. మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ చేర్ ను అవమాన పరిచిన జగదీష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని అన్నారు. జగదీష్ రెడ్డి నీ అసెంబ్లీ నుండి శాశ్వతంగా ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చెయ్యాలని, బిఆర్ ఎస్ కి దళితులంటే చిన్న చూపు అని, దళిత వర్గాలంటే ఎందుకు ఇంత కోపం అని అన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని, లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఉద్యమిస్తామని డిమాండ్ చేశారు.



## స్పీకర్ కు కేటీఆర్, జగదీష్ రెడ్డి లు వెంటనే క్షమాపణ చెప్పాలి

**జగదీశ్ రెడ్డిని ఎమ్మెల్యేగా భర్తరఫ్ చేయాలి**

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలు దగ్ధం**

**మహాముత్తారం, మార్చి 16, ప్రభాతవార్త**



మహాము త్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టి బొమ్మలను కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు.తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు గ మరియు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మహాముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలో మహాముత్తారం మండల కేంద్రంలో అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో సంబోధించడం పట్ల కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు...అనంతరం పలువురు నాయకులు,మాట్లాడుతూ...మొన్న అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా,అమర్యాదగా, అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. జగదీష్ రెడ్డినీ వెంటనే అసెంబ్లీ నుంచి శాశ్వతంగా భర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.నెరేళ్ల దళితులను పరామర్శించడానికి వెళితే అరెస్ట్ లు చేశారని, దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారని ఇలా దళితులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో రకాలుగా వాడుకున్నారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు దళితుల పట్ల, దళిత నాయకుల పట్ల బిఆర్ఎస్ వైఖరిని ఖండిస్తూ నిరసన తెలియచేయటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లింగమళ్ల శారద దుర్గయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అనుప వెంకటయ్య, మండల పార్టీ సెక్రెటరీ మోత్కూరు రవి, ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, మహాముత్తారం గ్రామ యూత్ అధ్యక్షులు మాడెం ప్రసాద్, పోలారం పెగడపల్లి, ములుగుపల్లి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజయ్య, సుధాకర్, వీరస్వామి, మాజీ వార్డ్ మెంబర్ దామేరకుంట తిరుపతి, నాయకులు గోకు శ్రీను, నూకల రవి, భోల్లెడ్ల వెంకటయ్య, సత్యం, సంపత్, ఛీటురి అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు, కొండగోర్ల అశోక్, గుంపుల వెంకటేష్, భాస్కర్ నాయక్, నీలాల రాజు, మంతెన వెంకటేష్, గుండాల మహేందర్, వంగల శ్రీను, సంపత్, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ కు క్షమాపణలు చెప్పాలి

**భూపాలపల్లి రూరల్, మార్చి 16, ప్రభాతవార్త:**

అసెంబ్లీ సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ బై అనిజిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ రూరల్ గ్రామాల నాయకులు ఆదివారం జిల్లా కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకుల దిష్టిబొమ్మ దహనం చేశారు. వారు మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో కేసీఆర్ ప్రభుత్వ స్పీకర్ ప్రసాద్ గారిని కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సభ మర్యాద పాటించకుండా ప్రవర్తించిన తీరిని విమర్శిస్తూ వెంటనే స్పీకర్కు బహిరంగ క్షేమాపణ చెప్పాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.. భూపాలపల్లి రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య,నాయకులు రామినేని రవీందర్, తోట సంతోష్ ,చేరుకుతోట శ్రీరాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కాటారం తహసీల్దార్ ఎ. నాగరాజు**

**కాటారం, మార్చి 16, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి 1.00 వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాలు తహసిల్దార్ కార్యాలయము కాటారం నందు నిర్వహించడం జరుగుతుందని కాటారం తహసీల్దార్ ఎ. నాగరాజు ప్రకటన ద్వారా తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరై వినతి పత్రాలను ఆయా శాఖల అధికారులకు అందించాలని తెలియజేశారు.

# అర్హతకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలి

**- కారేపల్లి రూరల్ సీఐ**

కారేపల్లి మార్చి 16 ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ వైద్యులు అర్హత కనుగుణంగా వైద్య సేవలు అందించాలని కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి అన్నారు. తెలంగాణ గ్రామీణ వైద్యర సహాయక సంఘం 26వ వార్షికోత్సవం ఆదివారం సింగరేణి మండలం కోట మైసమ్మ గుడి వద్ద మండల అధ్యక్షులు గండమాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యం చేసిన తర్వాత ఉన్నత డాక్టర్ల పర్యవేక్షణకు సిఫారసు చేయాలని కోరారు. చిన్నారుల విషయంలో జాగ్రత్తలు వహించాలని సూచించారు. గ్రామాల్లో 90 శాతం పైగా ప్రాథమిక చికిత్స ఆర్ఎంపీలు నిర్వహిస్తున్నారన్నారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ నడుచుకోవాలని తెలిపారు. కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య సేవలు అందజేస్తున్న ఆర్ఎంపీల కృషి మరువలేనిది అన్నారు. ఆర్ఎంపీలు యాంటీబయాటిక్ మెడిసిన్స్ కు ఎక్కువ ప్రిఫరెన్స్ ఇవ్వద్దని అన్నారు. భవిష్యత్తులో రోగికి అధికంగా వాడటం వల్ల ఏ మందులు పనిచేయక చనిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని తెలిపారు పరస ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపి వైద్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వం చేపట్టి వివిధ కార్యక్రమాల్లో వాలంటీర్లుగా తమ పాత్రను ఆర్ఎంపీలు నిర్వహించాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1986 సంవత్సరంలో స్థాపించిన గ్రామీణ వైద్యుల సహాయక



సంఘం నేడు 4000 మందికి పైగా సభ్యులతో ముందుకు సాగుతుందన్నారు మనం జీవిస్తున్న వైద్య వృత్తిలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ గ్రామాలలో అనేక సమస్యల మధ్య జీవిస్తున్నామన్నారు గతంలో ప్రభుత్వం కొంతమంది ఆర్ఎంపీలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈ విషయమై ప్రస్తుత ప్రభుత్వంతో మాట్లాడి తగు చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తామన్నారు. మండల అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మనమందరం ఐక్యత కలిగి తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వి.ఆర్ నాయకత్వంలో ప్రతి ఆదేశాన్ని నిర్వర్తిస్తున్నామన్నారు. 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని 26 సంవత్సరంలో అడుగుడుతున్న శుభ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ సమావేశానికి హాజరైన ముఖ్య అతిథులను సంఘం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో శశి జనరల్ హాస్పిటల్ వైద్యులు దమ్మాలపాటి శ్రీనివాసరావు సింగరేణి మండల కార్యదర్శి సిలువేరు రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు వీరాచారి పోల గాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల నిర్మాణానికి భారీ సాయం



**- మర్రిగూడెం, తాళ్లగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలకు రూ.15 లక్షలు ఆర్థిక సాయం ప్రకటన**

**- కమిటీ సభ్యులకు 5 లక్షలు అందజేత**

కామేపల్లి, మార్చి 16 ప్రభాత వార్త:

కామేపల్లి మండల పరిధిలోని మర్రిగూడెం, తాళ్లగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలకు రూ.15 లక్షల భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు డీ ఎన్ సీ కంపెనీస్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దిరిశాల నరేష్ చౌదరి. మర్రిగూడెంలో ముందస్తుగా కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు ఆదివారం అందజేశారు. భారీ విరాళం అందజేయడం పట్ల గ్రామస్తులు నరేష్ చౌదరిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దిరిశాల ధనమ్మ, తోటకూరి శివయ్య, మాజీ ఎంపిటీసీ నల్లమోతు లక్ష్మయ్య, నల్లమోతు వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు పండితాపురం పశువుల సంత వేలం

**- ఎంపీడీవో జి.రవీందర్**

కామేపల్లి, మార్చి 16 ప్రభాత వార్త :



తెలంగాణ రాష్ట్రం లో పేరుందిన కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పండితాపురం శ్రీకృష్ణప్రసాద్ పశువుల సంత నిర్వహణకు సోమవారం తిరిగి వేలం పాట నిర్వహించనున్న ట్లు గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ జి.రవీందర్, స్థానిక పంచాయతీ కార్యదర్శి శంకర్ ఆదివారం తెలిపారు. 20252026 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టే ఈ వేలం సంత ఆవరణలో జరుగుతుందని వెల్లడిచారు. పంచాయితీ పరిధిలోని గిరిజనులు మాత్రమే పాల్గొనేందుకు అర్హులని, ధరావత్ సొమ్ము రూ.30 లక్షలు, సాల్వెన్సీ కింద రూ.5 లక్షలు చెల్లించి పాల్గొనాలని వారు కోరారు. 13వ తేదీన నిర్వహించిన వేలం పాటలో ప్రభుత్వ మద్దతు ధర రాకపోవడంతో వేలం పాటను వాయిదా వేయడం జరిగిందని అట్టి పాటను తిరిగి నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# గద్దెను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- మాజీ ఎమ్మెల్సీ సఫావత్ రాములు నాయక్**

కారేపల్లి, మార్చి 16 ప్రభాతవార్త :



గిరిజన బంజారాలు కారేపల్లి లో నిర్మించిన సేవాలాల్ గద్దెను కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ సపావత్ రాములు నాయక్ ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మండల బంజారా గిరిజన సంఘం ఆద్వర్యంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. అదే క్రమంలో ఈఏడాది కూడా స్థానిక వీరభ్రహ్మేంద్రస్వామి దేవాలయం పక్కన గల ప్రభుత్వ స్థలంలో సేవాలాల్ వేడకను నిర్వహించగా అక్కడ నిర్మించిన దిమ్మెను కొంత మంది గ్రామస్తుల సహకారంతో బీసీ వెల్ఫేర్ అధికారులు కూల్చివేటయం బాధాకరమన్నారు. కనీసం సేవాలాల్ చిత్రపటాలను కూడా పక్కన పెట్టకుండా చిందరవందరగా పడవేసి బంజారా గిరిజనులను మనోవేధనకు గురి చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. బంజారా జాతికి జరిగిన అవమానానికి కారకులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈసమావేశంలో గిరిజన బంజార సంఘం నాయకులు బానోత్ రామ్మూర్తి, ధరావత్ భద్రూనాయక్, వాంకుడోత్ గోపాల్, బీముడు నాయక్, కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, తోటకూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి: సిఐటియు

కారేపల్లి మార్చి 16 ప్రభాతవార్త:

నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న తరుణంలో వేతనాలు పెరగాల్సిన ఉండగా జీవో నెంబర్ 64 తో డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు తగ్గుతున్నాయని, పాత పద్ధతిలోనే కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి సమ్మెలకి వెళ్తున్నట్లు హాస్టల్ డైలీ వేజ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు)జిల్లా కార్యదర్శి బానోత్ శ్రీనివాస్, అధ్యక్షులు బొమ్మల అనంత రాములు అన్నారు. ఆదివారం కారేపల్లి లో జరిగిన హాస్టల్స్ డైలీ వేజ్ వర్కర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నెల నెల వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ల సాధనకై సోమవారం చేపట్టబోయే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు ధారావత్ మత్రు, బానోత్ నంద్యా, పొడుగు కృష్ణ, బోడ సారంగిని, బానోత్ రంగ్య, బాదావత్ వీరు, మాలోత్ సూర్య, నాగమ్మ, సరూప, నాగేశ్వరరావు, కబీరు తదితరులు ఉన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మలను దగ్ధం చేసిన కాంగ్రెస్



కామేపల్లి, మార్చి 16 ప్రభాత వార్త :

కామేపల్లి లో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను ఆదివారం దగ్ధం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకులు, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాద గా అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో స్పీకర్ శ్రీ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని అన్నారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని, లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని విమర్శించారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారని ఆరోపించారు. అనేక రకాలుగా దళితులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు అనుసరి స్తున్న వైఖరికి నిరసనగా దిష్టిబొమ్మతో ప్రదర్శన నిర్వహించి రాజీవ్ గాంధీ సెంటర్లో దగ్ధం చేశారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు మండల నాయకులు, మాజీ ఎంపిటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, దొడ్డిగర్ల సుందరం , ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, కామేపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సీతారాములు, నల్లమోతు వెంకట నరసయ్య, గంగారపు భాను ప్రతాప్, అజ్మీర పాపియా నాయక్, భూక్య కిషన్, అజ్మీర లక్ష్మణ్, శ్రీహరి, గుగులోతు రాందాస్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు భూక్యా సుమన్, గండు సాగర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, అనుబం ధ సంఘాల నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# ఎంఆర్పిఎస్ దీక్షలకు సంఘీభావం తెలిపిన ఇమ్మడి

కారేపల్లి మార్చి 16 ప్రభాతవార్త:



ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో కారేపల్లి లో సినిమా సెంటర్ నందు నిరాహార దీక్షలు చేస్తుండగా ఏడవ రోజు అయిన ఆదివారం ఈ దీక్షలకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు నాగవల్లి ప్రభాకర్లు తమ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3లతో పాటు అన్ని రకాల ఉద్యోగాల ఫలితాలను నిలుపుదల చేసి ,ఏబిసిడి వర్గీకరణ అమలు అయిన తర్వాతనే ఉద్యోగాల ఫలితాలు విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ వారు చేస్తున్నటువంటి న్యాయమైన దిగా సుప్రీంకోర్టు ఏదైతే ఆదేశాలు రాష్ట్ర ప్రభుత్వాలు ఏబిసిడి వర్గీకరణ చేసుకోవాలని ఇచ్చిందో దాని ప్రకారమే మన ప్రభుత్వం కూడా తప్పక ఈ వర్గీకరణ పట్ల సానుకూలంగా ఉందని వారు తెలియజేశారు. ఈ దీక్షలకు మేము ,మా పార్టీ కూడా అండగా, తోడుగా ఉంటామని, ఈ ప్రజా పాలనలో అందరికీ న్యాయం చేకూరేలా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ దీక్షల్లో ఆదర్ల వీరయ్య ,ఆదర్ల బాలకృష్ణ ,ఎలగాడి ఉపేందర్, కొంద్రు రమణ ,ఆదర్ల అరుణ, ఉమా ఆదర్ల రాములు, ఆదర్ల శంకర్, కేశ గాని బాలకృష్ణ ఆదెర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్‌కు మూడు అవార్డులు



తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త

తల్లాడ లయన్స్ క్లబ్‌కు సంబంధించి ఖమ్మం రీజియన్ సమావేశంలో తల్లాడ లయన్స్ క్లబ్ మూడు అవార్డులు అందజేశారు. లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఉత్తమ లయన్స్ క్లబ్‌గా ఎంపిక చేసి అవార్డులు అందజేశారని క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కటికి వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, వెంకట నారాయణరెడ్డి, నున్నా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం



తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త

శాసనసభ స్పీకర్‌పై కేసీఆర్, కేటీఆర్, జగదీష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తల్లాడ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మలు దహనం చేశారు. ముందుగా కాంగ్రెస్ కార్యాలయం నుండి నాయకులు, కార్యకర్తలు రింగ్ రోడ్, పోలీస్‌స్టేషన్ గుండా బస్టాండ్‌కు చేరుకుని కేసీఆర్, కేటీఆర్‌లకు వ్యతిరేకంగా నినిదాలు చేసుకుంటూ దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ మాట్లాడుతూ దళితుడు అయిన స్పీకర్‌పై బీఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరు సిగ్గు చేటని వాపోయారు. ఈ కార్యక్రమంలో రాయల రాము, అడపా అనిల్ చౌదరి, తుమ్మలపల్లి రమేష్, వారాల అజయ్, అమర్లపూడి చింటు, గోగుల రాఘవ, తాళ్ళ కృష్ణ, సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా ఫలితాలను హుందాగా స్వీకరించండి

**- వీడ్కోలు సమావేశంలో ఎస్సై పిలుపు**




తల్లాడ, మార్చి 16, ప్రభాతవార్త

విద్యార్థినీ విద్యార్థులు వ్రాస్తున్న పరీక్షా ఫలితాలు ఎలా వచ్చినా ఆస్వాదించాలని ఎస్సై బి.కొండలరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం కేఎస్ఎం విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి పరీక్షలు వ్రాయాలని, పరీక్షల వెనుక తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని ముందుకు సాగితే మెరుగైన ఫలితాలు వస్తాయని, ఒక వేళ అనుకున్న మార్కులు రాకపోయినా నిబద్ధతతో తిరిగి పరీక్షల్లో పాల్గొంటే భవిష్యత్తులో రాణిస్తారని గుర్తు చేశారు. పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన ఆత్మహత్యలకు ప్రేరేపించరాదని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాలకు ఎంపిక కావడంతో వారిని కళాశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ఎస్సై బి. కొండలరావు, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్ సన్మానించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కోటగిరి శ్రావణి, యాచమనేని శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మలు దహనం

సత్తుపల్లి మార్చి 16 ప్రభాతవార్త:



నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు సత్తుపల్లి పట్టణంలో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే లు కేటిఆర్ జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మలను రింగ్ సెంటర్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్ మరియు జగదీశ్వర్ రెడ్డిలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ వారి దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. దళిత స్పీకర్ మరియు దళితులను మరియు బీసీలను చిన్న చూపులు చూడటం వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బిఆర్ఎస్ పార్టీ కి అలవాటైన పనేనని, తెలంగాణ వస్తే దళితులను ముఖ్యమంత్రి ని చేస్తానని కేసీఆర్ మాట తప్పాడని అదే అలవాటు బిఆర్ఎస్ నాయకులు అలవర్చుకున్నారని ఎద్దేవాచేశారు. దళితులు మరియు బీసీ లపై కానీ దళిత బీసీ నాయకుల పైన కానీ మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నకేశవ రావు మండల నాయకులు చల్లగుళ్ల నరసింహారావు ,కమల్ పాషా పింగళి శామ్యూల్ ఎన్ ఎస్ యు ఐ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు సందీప్ గౌడ్ పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవి జయరాజును సన్మానించిన వెంకట్‌నాయక్

మహబూబాబాద్ బ్యూరో,మార్చి16,ప్రభాతవార్త:



ప్రజాకవి, కాళోజి అవార్డుగ్రహీత గుర్రాల జయరాజు మహబూబాబాద్‌కు రాగా ఆదివారం టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో వారిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కవి గాయకులకు ఎలాంటి న్యాయం జరుగలేదని నాటి కేసులకు నేటి వరకు కోర్టుల చుట్టూ తిరుగడం జరుగుతుందని, దీంతో ఆర్థికంగా, మానసికంగా ఎంతో నష్టం వాటిల్లిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యమకారులకు, కళాకారులకు మంచిరోజులు వచ్చాయన్నారు. మరికొంతమంది కళాకారులకు న్యాయం జరుగాల్సి ఉందని త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వారికి కూడా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంత విద్యార్థి, యువత, కవి గాయకుల త్యాగాలను గుర్తించి కాంగ్రెస్ పెద్దలు తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేశారని తెలంగాణ ప్రజలు కృతజ్ఞతతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, పట్టణ ఎస్టిసెల్ చైర్మన్ శంకర్‌నాయక్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్, మైనార్టిసెల్ నాయకులు ఎస్.కె గఫూర్, రైతుసంఘం నాయకులు యుగంధర్‌రెడ్డి, జిల్లా సోషల్‌మీడియా ఇంచార్జ్ నరేష్, పట్టణ ఓబిసి సెల్ ఉపాధ్యక్షుడు అల్లి దుర్గేష్ పాల్గొన్నారు.




## తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించండి

**- సీఎం రేవంత్ రెడ్డికి ఆర్యవైశ్య సంఘం నేత వందనపు లేఖ...**

సత్తుపల్లి మార్చి 16 ప్రభాతవార్త :



తెలుగు యూనివర్సిటీ కి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగుతూ ఉండగా ఈ స్థానంలో సురవరం పేరు ఏర్పాటు చేయ తల పెట్టటం యావత్ తెలుగు రాష్ట్రాల ప్రజలు జీర్ణించుకోలేక ఇనమ్రత తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆర్యవైశ్యులు తరఫున సత్తుపల్లి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు వందనపు సత్యనారాయణ సవివరంగా లేక వ్రాస్తూ అట్టి విషయాలను ఆదివారం పత్రికలకు విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా మీరు పాలనాధ్యక్షుడిగా, ప్రజల అభినందనలు పొందటం మేము అభినందిస్తున్నాం. అన్నివర్గాల ప్రజలతోపాటు మేము ఆర్యవైశ్యులు కూడా సంపూర్ణసహకారం అందిస్తున్నాం.ప్రజాసేవలో ముందుంటూ, సమాజానికి అండగా వుండే ఆర్యవైశ్య జాతి నాయకులలో ఒకరైన అమరజీవి పొట్టి శ్రీ రాములు పేరు తెలుగు యూనివర్సిటీ నుండి మార్పు చేసి మీరు సురవరం పేరు నిర్ణయం వైశ్యజాతి జీర్ణించుకోలేదని మీకు వినమ్రంగా తెలియజేయుచున్నాం. సురవరం పేరు మీద ఇంకా ప్రతిష్టాత్మకమైన సంస్థలకు నామకరణం చేయండి, మాకు అభ్యంతరం లేదు. తెలుగు ప్రజల ప్రయోజనాలకు స్పందించి, భాషా ప్రయుక్త సాధనకై తన ప్రాణ త్యాగం చేసిన మహనీయుడి పేరు మార్చటం వైశ్య జాతి అంగీకరించదని,మా మనోభావాలను గాయపరచటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని మీకు తెలియజేస్తున్నాం. అతి చిన్నవయస్సులో ఒక జాతీయ పార్టీకి ముఖ్యమంత్రి అయి ఒక మహనీయుని పేరు మార్పుచేస్తే అది ఆంధ్రప్రాంతవాసునిగా మీరు ధృవీకరించుతున్నట్లుగా వైశ్య జాతికి తప్పుడు సంకేతం ఇచ్చినట్లుగా భావిస్తారు.భాషా ప్రయుక్త రాష్ట్రవాదిగా ఆమరణ నిరాహారదీక్ష చేసిన నాయకుని పేరు మార్పు చేయవద్దని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దివ్య మంగళ ఆశీస్సులతో వినమ్రంగా మీకు తెలియ జేసుకుంటున్నాను. వైశ్యజాతిని గౌరవిస్తూ ఒక జాతీయ పార్టీ మహిళా ముఖ్యమంత్రిని చేస్తే, మీరు ఇక్కడ పేరుమార్చడం సమంజసం కాదు. ఆనాడు మద్రాస్ రాష్ట్రం లో ఒక మధుర గాయకుడు గళంతో తెలుగు ప్రజల పౌరుషం ప్రకంపనలను సృష్టించి తెలుగు జాతి ఖ్యాతిని నిలబెట్టింది,ఒక కులానికి కాదు, ఇది తెలుగు ప్రజల గర్వకారణం. మా కులదేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి వైశ్య మాత కాదు, విశ్వమాత గా కోరినవారికి కొంగుబంగారమై విరజిల్లుతున్నది. మహాత్మా గాంధీ వైశ్య పిత కాదు ఆయన జాతి పిత ఐ కాంగ్రెస్ పార్టీకి ఆశీస్సులు అందజేస్తున్నారు. అమరజీవి వైశ్య జాతికి కాదు తెలుగు ప్రజల భాషా ప్రయుక్త వాదిగా గౌరవం సంపాదించిన మహనీయుడు తెలుగు జాతి ప్రజలందరూ ముక్తకంఠంతో ప్రభుత్వానికి తెలియజేసి, పేరుమార్పు నిలుపుదలచేయాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షునిగా వందనపు సత్యనారాయణ వినమ్రంగా కోరుకుంటునన్నారు.

## బానోత్ జవహర్ లాల్‌కు నివాళులర్పించిన రాయల వీరన్న

కామేపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:



వైరా మాజీ ఎమ్మెల్యే బా నోత్ మదన్ లాల్, మంగీలాల్ సోదరుడు ఏసీపి కమాండెంట్ బానోత్ జవహర్ లాల్ దశ దిశ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం కామేపల్లి మండల అధ్యక్షులు రాయల వీర న్న ఆదివారం పాల్గొని జవహర్ లాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు.వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. అనంతరం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,ఇల్లందు కాంగ్రెస్ నాయకులు బానోత్ సుజాత మంగీలాల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో దేవేండ్ల వెంకన్న,డి.కొండ, జిల్లా, మండల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# కంకర టిప్పర్లను అడ్డుకున్న మండలవాసులు

**అతివేగంగా వెళుతున్న టిప్పర్లు**

**రోడ్డుపై ఎక్కడ చూసినా కంకరే**

**ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు**

**చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు**

**ప్రమాదం జరిగితేకానీ స్పందించని వైనం**

**గాలికి ఎగిసి పడుతున్న డస్ట్**

**రోడ్డు ఎక్కాలంటేనే జంకుతున్న జనం**

*కూసుమంచి, మార్చి 16 (ప్రభాతవార్త) :*

కూసుమంచి సమీపంలోని కంకర మిల్లు నుంచి కంకర, డస్ట్ రవాణా చేసే వాహనాల వల్ల ప్రతి రోజు ఎక్కడో ఒక చోట ప్రమాదానికి ఎవరో ఒకరు గురువుతన్నారని మండల వాసులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం కూసుమంచి రింగ్ సెంటర్లో అధికలోడుతో, అతివేగంగా కంకర తరలిస్తున్న వాహనాలనుంచి కంకర కింద పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని రోడ్డుపై కంకర లోడు, డస్ట్ వాహనాలను నిలిపివేసి ఆందోళన నిర్వహించారు. వాహనాలు కూడా అధిక వేగంగా నడుపుతున్నారని, రాత్రి, పగలు తేడాలేకుండా ఇష్టారాజ్యంగా తోలకాలు చేపడుతూ రహదారిపై వెళ్లే వాహనదారులను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. చర్యలు తీసుకోవాల్సిన రవాణా శాఖ అధికారులు, పోలీస్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని, లేకపోతే కంకర మిల్లు యాజమాన్యంపై చర్యలు ఎందుకు తీసుకోరని మండిపడుతున్నారు. తూతూ మంత్రంగా తనిఖీలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారే తప్ప కంకర మిల్లుకు చెందిన వాహనాలను ఆపిందే లేదన్నారు. డస్ట్ తరలించే వాహనాలు నిబంధనలు పాటించకుండా ఉండడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తున్నారు. రోడ్డు పై పడిన కంకర రాళ్లపై నుంచి వేరే వాహనాలు వెళితే ఎగిరి ఎక్కడ తగులుతాయోనని నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నామని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కంకర మిల్లు నుంచి వచ్చే వాహనాలపై నియంత్రణ చర్యలు తీసుకోకుంటే దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తామని మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## నాయకన్ గూడెంలో ఫిష్ క్యాంటిన్ ప్రారంభం..

*కూసుమంచి, మార్చి 16 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం లోని నాయకున్ గూడెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొబైల్ ఫిష్ క్యాంటీన్ ను ఆదివారం నాయకన్ గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ అలింగ గోవిందరెడ్డి, మారోజు భీష్మచారి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలు, సహాయక సంఘాల మహిళలు స్వసక్తిగా ఎదిగేందుకు ఇందిరా మహిళా శక్తి పేరుతో ఆర్థిక చేయూతనందిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిర మహిళ శక్తి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అందులో భాగంగానే కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలోని స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిష్ క్యాంటీన్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలను అనేక రకాలుగా అభివృద్ధి పరిచే విధంగా ప్రభుత్వ పథకాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇందిర మహిళా శక్తి అనే పథకం మహిళలకు వరం లాంటిదని, ఆ పథకాన్ని మహిళా సంఘాల అందరూ సద్వినియోగం చేసుకోవాలని, మహిళలందరూ స్వశక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దీపికలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.






## పది చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు అందజేత..

**అంబటి ఫౌండేషన్ చైర్మన్ అంబటి సుబ్బరావు...**

*ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :*

పదో తరగతి విద్యార్థులకు అంబటి ఫౌండేషన్ తరఫున పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులు, పెన్సిల్, తో పాటు పరీక్షకు కావలసిన కిట్ ఆదివారం



అందజేశారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామము నుండి తెల్దారు పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి చదువుతున్న పదిమంది విద్యార్థులకు అంబటి సుబ్బారావు పరీక్షకు కావలసిన కిట్ వితరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులంతా మంచి ఫలితాలు సాధించలన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని విద్యార్థులు ఏకగ్రతతో చదివి అందరూ మంచి మార్కులు సాధించాలని కోరారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులు బహుమతి కూడా అందజేస్తానని అన్నారు.

## ఆత్మగౌరవంతో జీవించే ఆర్యవైశ్యులను అవమానపరిస్తే తాటతీస్తాం

**-ప్రతి ప్రభుత్వ ఆఫీసులో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటు**

**-రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాతగుప్తా వెల్లడి**

**-జాతిపిత మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలు ఆవిష్కరణ**

*నేలకొండపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:*

సమాజంలో ఆత్మగౌరవంతో వ్యాపారాలు చేసుకుని జీవించే ఆర్యవైశ్యులను ఎవ్వరైనా అవమానపరిస్తే తాటతీస్తామని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాతగుప్తా హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలతో ఆర్యవైశ్యులు స్నేహంగా ఉంటారని, ఎవ్వరు ఏసహాయం అడిగినా తమ వంతు ఆర్థిక సహయం అందించేందుకు ముందుకు వచ్చే ఆర్యవైశ్యులను చులకనగా చూడవద్దని ఆమె చెప్పారు. వచ్చే మహాత్మాగాంధీ జయంతి లోపుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ కార్యాలయం అధికారి టేబుల్ పై చిన్న సైజులో మహాత్మాగాంధీ విగ్రహం ఉండే విధంగా తాను సంకల్పం తీసుకున్నట్లు ఆమె చెప్పారు. జాతిపిత మహాత్మాగాంధీని అవమాన పర్చే విధంగా ఇటీవల కొందరు వ్యవహరిస్తున్న తీరు వలన తాను ఎంతో మనస్తాపం చెందానని ఆమె చెప్పారు. అందువల్లనే తాను ఈ సంకల్పం తీసుకున్నట్లు ఆమె చెప్పారు. తెలుగు భాష మాట్లాడే ప్రజలందరి కోసం ప్రత్యేక రాష్ట్ర కావాలని ఆమరణదీక్ష చేపట్టి సాధించిన గాంధేయవాది స్వాతంత్ర్య సమరయోధుడు, అమరజీవి పొట్టిశ్రీరాములు 124వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి నందు మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం, జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలను ఏర్పాటు చేసారు. అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహంను స్ధానిక పిఎస్సార్ సెంటర్ నందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ తుంబూరి దయాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. అంతకు ముందు తుంబూరి దయాకర్‌రెడ్డికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కోలాట బృందాల కోలాటం, డిజే సౌండ్ సిస్టంతో ఆర్యవైశ్య కులస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం, స్ధానిక వాసవి భవన్ ఆవరణ నందు స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహంను తుంబూరి దయాకర్‌రెడ్డితో కల్సి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాతగుప్తా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసవి భవన్ నందు జరిగిన సమావేశంలో ముఖ్యఅతిధి కల్వ సుజాతగుప్తా మాట్లాడుతూ సమాజంలో అందరితో గౌరవించబడుతున్న ఆర్యవైశ్యులను అగౌరవపర్చినా, అవమానపర్చినా, వారి హక్కులను కాలరాస్తే సహించేది లేదని ఆమె చెప్పారు. జాతిపిత మహాత్మాగాంధీ, అమరజీవి పొట్టిశ్రీరాములు ఆర్యవైశ్య కులస్తులు కావడం తమ అదృష్టమని ఆమె అన్నారు. కాంగ్రేస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రేస్ పార్టీకి అండగా ఉన్న ఆర్యవైశ్యుల పోరాట పటిమను గుర్తించి రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిసారిగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయడమే కాక, మహిళనైన తనను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించారని ఆమె చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని ఆర్యవైశ్య మహిళలకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ తుంబూరి దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం సంతోషదాయకమని ఆయన అన్నారు. అహింసా, శాంతియుత మార్గంలో దేశ స్వాతంత్ర్యంను సాధించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని ఆయన చెప్పారు. తెలుగు భాష మాట్లాడే ప్రజలు అందరికి పూజ్యనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళలకు కుట్టుమిషన్‌లను, ప్రభుత్వ పాఠశాల విద్యార్దులకు నోటు పుస్తకాలను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాతగుప్తా, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ తుంబూరి దయాకర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, ఆరెకట్ల గురవయ్య,

గుండా బ్రహ్మం, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, వేగినాటి లక్ష్మీనరసయ్య, కడియాల నరేష్, మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు గెల్లా జగన్‌హన్‌రావు, యర్రం సుజాత, గుమ్మడవెల్లి శ్రీనివాస్, వరప్రసాదు, గోళ్ళ రాధాకృష్ణమూర్తి, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, వాసవి భవన్ అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణ్యం, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు వంగవీటి నాగేశ్వరరావు, కొత్త రమేష్, రాయపూడి నవీన్, యెండూరి బ్రహ్మం, యర్రా నాగేశ్వరరావు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, దోసపాటి అచ్యుతరామయ్య, కొత్త వేణుబాబు, రేగూరి శ్రావణ్‌కుమార్, మేళ్ళచెరువు సర్వేశ్వరరావు, బోనగిరి రామశేషయ్య, అనుమాల బ్రహ్మం, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, అప్పన ధనుంజయరావు, షరాబు సాయిపవన్, గెల్లా జనార్దన్, కనమర్లపూడి రమేష్, ఈగ అనీల్‌కుమార్, కనమర్లపూడి బద్రినారాయణ, మాటూరి శేషగిరిరావు, కనమర్లపూడి శ్రీధర్, బోనగిరి యుగంధర్, రాయపూడి రాజేష్, కొత్త సురేష్, కొత్త కిరణ్, అయ్యప్ప శ్రీను, రేగూరి వాసవి, దోసపాటి కల్పన, కొత్త శారదాదేవి, మాటూరి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# రాముని సన్నిధిలో ఆధిపత్యపోరు

**రాముని సన్నిధిలో ఆధిపత్యపోరు**
**-శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల నిర్వహణపై నీలినీడలు**
**-నా మాటే శాసనం అంటున్న కార్యనిర్వహణాధికారి**
**-ఆగమశాస్త్రం నిర్వహణలో మాదే సర్వాధికారం అంటున్న అర్చకులు**
**-సోషల్‌మీడియా సాక్షిగా ఆలయ పరువు తీస్తున్న ఇరు వర్గాల రగడ**
**-సమస్యలన్నింటికి ఈవోనే కారణమంటున్న అర్చకస్వాములు**
**-దొంగలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటే తప్పా అంటున్న ఈవో**
**-నిద్రావస్థలో దేవాదాయ శాఖ**
**-రాముడి సన్నిధిలో జరుగుతున్న రచ్చపై విచారణ చేపట్టని అధికార యంత్రాంగం**

భద్రాచలం, ప్రభాతవార్త :







దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఇటీవల అనేక అవినీతి ఆరోపణలకు నిలయంగా మారుతుంది. ఇది సరిపోదన్నట్లుగా ఇటీవల సాక్షాత్తు శ్రీస్వామి వారి ఆలయ పవిత్రతను కాపాడాల్సిన ఆలయ కార్యనిర్వహణాధికారి ఒకవైపు, ఆలయ అర్చకస్వాములు మరోవైపు బహిరంగంగానే విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ సామాజిక మాధ్యమాల్లో రచ్చ చేస్తున్నారు. 14వ తారీఖు శుక్రవారం ఈవో రమాదేవి, ప్రధాన అర్చకుల బృందం సంయుక్తంగా మాది తప్పు కాదంటే .. మాది తప్పు కాదని సమర్థించుకుంటూ ఒక వీడియోను పత్రికా ముఖంగా విడుదల చేశారు. ఇది సరిపోదన్నట్లుగా ఆదివారం అర్చకస్వాములు మరొక వీడియోను విడుదల చేస్తూ ఈ చర్యలన్నింటికి ముమ్మాటికి ఈవో రమాదేవినే బాధ్యురాలని తెలియజేశారు. ఇట్టి సంఘటనపై రామభక్తులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు ఇంతటి తీవ్ర స్థాయిలో ఈ ఇరువర్గాలు వాగ్వివాదాలకు దిగడానికి కారణాలను పరిశీలిస్తే ఈ సంవత్సరం ఏప్రిల్ 06,07వ తారీఖులలో నిర్వహించే శ్రీరామనవమి, పట్టాభిషేకం మహోత్తర ఘట్టాలకు అంకురార్పణగా ఈ నెల 13వ తారీఖు నుంచి కార్యక్రమాలు మొదలు పెట్టాల్సి ఉంది. అయితే ఇట్టి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు నిర్వహించడానికి ముందుగానే మతపరమైన సాంప్రదాయాల దృష్ట్యా ఆచార్య, బ్రహ్మ, ఋత్విక్‌లుగా ఆలయంలో పనిచేసే ప్రధాన, ఉప ప్రధాన, ముఖ్య అర్చకులను నియమించడం జరుగుతుంది. ఇట్టి తతంగం ప్రతి సంవత్సరం అమలు చేస్తూనే ఉంటారు. ఈ విధంగా నియమించబడిన ఆచార్య, బ్రహ్మ, ఋత్విక్‌లు చేతుల మీదుగాని బ్రహ్మోత్సవాలు మొదలు సంవత్సరం పొడుపునా ప్రతి ముఖ్యమైన కార్యక్రమం ఆలయంలో నిర్వహిస్తారు. దీనికి సంబంధించి బ్రహ్మగా నియమించబడిన రామానుజ శ్రీనివాసాచార్యులు అనే అర్చకులు ఈ నెల 08వ తారీఖున ఆలయంలో దొంగతనంకు పూనుకున్నారని, అట్టి పనికి పూనుకున్న అర్చకుడిని ఎస్పీఎఫ్ సిబ్బంది పట్టుకుని కార్యనిర్వహణాధికారికి అప్పజెప్పడం, అట్టి విషయంపై ఏఈవో శ్రావణ్‌కుమార్ విచారణ చేపట్టడం జరిగింది. అయితే 9వ తారీఖున నేరారోపణపై శ్రీనివాసాచార్యులను భద్రాద్రి దేవస్థానం అనుబంధ క్షేత్రమైన పర్ణశాలకు బదిలీపై పంపడం జరిగింది. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ముందు ఫాల్గుణ పౌర్ణమి నాడు నిర్వహించే వసంతోత్సవం, డోలోత్సవం కార్యక్రమాల అంకురార్పణకు బ్రహ్మ స్థానంలో ఉన్న శ్రీనివాసాచార్యులు తప్పనిసరి అని, అతనిని తిరిగి రామాలయానికి పిలిపించాలని అర్చకస్వాములు లిఖితపూర్వకంగా ఈవో రమాదేవి దృష్టికి తీసుకెళ్ళిన ఆమె స్పందించకపోవడంతో అర్చకస్వాములు దేవాదాయ శాఖ కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళామని తెలియజేశారు. దేవాదాయ శాఖ కమీషనర్ ఒత్తిళ్ళ మేరకు ఈవో రమాదేవి అర్చకస్వాములతో చర్చలు జరిపి బ్రహ్మ స్థానంలో ఉన్న శ్రీనివాసాచార్యులను పిలిపించి డోలోత్సవం నిర్వహించారు. అయితే 13వ తారీఖు సాయంత్రం 6 గంటలకు నిర్వహించాల్సిన కార్యక్రమం సుమారు రాత్రి 9.30 నిమిషాలకు నిర్వహించడంపై అసలు రామాలయంలో ఏమి జరుగుతుంది ..? ఎవరు ఎవరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నారు ...? గత రెండు సంవత్సరాల నుంచి ఆలయ కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తున్న రమాదేవికి మతపరమైన సంప్రదాయాలు తెలియదా ..? భక్తుల సమక్షంలో వారి యొక్క హోదాలను మర్చిపోయి అర్చకస్వాములు, ఈవో బహిరంగంగా, మీడియా సాక్షిగా వాదోపవాదాలకు దిగడం ఏమిటని భక్తులకు ప్రశ్నిస్తున్నారు.

**-శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల నిర్వహణపై నీలినీడలు :** దక్షిణ అయోధ్య, పావన పవిత్ర పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహించే శ్రీసీతారాముల కళ్యాణ వమోత్సవాన్ని ప్రత్యక్షంగాను, పరోక్షంగాను లక్షలాది మంది భక్తులు చూసి తరిస్తారు. ఈ మహోత్తర కార్యాన్ని నిర్వహించడానికి సుమారు నెల రోజుల నుంచి ఎంతో పవిత్రంగా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. కళ్యాణాన్ని పురస్కరించుకుని ముఖ్యంగా ఈ నెల 13వ తారీఖు నుంచి అంకురార్పణ కార్యక్రమం ప్రారంభించారు. అంకురార్పణ కార్యక్రమం సందర్భంగా ఇటు కార్యనిర్వహణాధికారి, అటు ఆ అర్చకస్వాముల మధ్య ఉన్న విభేధాలు భగ్గుమన్నాయి. అత్యంత పవిత్రతో భగవంతుడి కల్పించిన అదృష్టంగా భావించి ఆధ్యాత్మికత భావనతో నిర్వహించాల్సిన శ్రీరామచంద్రుడి కళ్యాణ మహోత్సవాన్ని అబాసుపాలు చేస్తూ ఈర్శ్యభావాలతో రచ్చకెక్కుతున్నారని రామభక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరువర్గాలు ఆధిపత్యపోరును మానుకుని ఆధ్యాత్మికత భావనతో బృహత్కర కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్ళాలని భక్తులు కోరుతున్నారు. ఇరువర్గాలు వైరుధ్యాలను పక్కన పెట్టి ఆలయ ప్రతిష్టతను కాపాడుకుంటూ ముందుకు వెళ్లకపోతే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల నిర్వహణపై అనేక అపశృతులు తలెత్తకతప్పదని భక్తులు ఆవేదన చెందుతున్నారు.

**-నా మాటే శాసనం అంటున్న కార్యనిర్వహణాధికారి... ఆగమశాస్త్రం నిర్వహణలో మాదే సర్వాధికారం అంటున్న అర్చకులు**

దేవస్థాన విధి నిర్వహణలో క్రమశిక్షణ చర్యలు తప్పవని, తప్పు చేసిన వారిపై చర్యలు ఉంటాయని, శ్రీనివాసాచార్యులు ముమ్మాటికి చేసినది తప్పేనని, నేను తీసుకున్న నిర్ణయం సరైందేనని, విధి నిర్వహణలో నా మాటే శాసనం అని కార్యనిర్వహణాధికారి రమాదేవి అంటుండగా ... విధి నిర్వహణలో ఈవోకు అధికారాలు ఉండవచ్చు కానీ .. ఆగమశాస్త్రం నిర్వహణలో సర్వాధికారం మాదేనని అర్చకస్వాములు ఎవరికి వారే మొండిపట్టుదలతో సోషల్ మీడియా సాక్షిగా ఆలయ ప్రతిష్టతను దిగజారుస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నెల 14వ తేదీ శుక్రవారం ఈవో రమాదేవి, దేవస్థాన స్థానాచార్యులు స్థలశాయి, ప్రధానార్చకులు విజయరాఘవన్‌లతో కలిసి మీడియా సాక్షిగా చిన్న పొరపాటు జరిగిందని, అంకుర్పాణ కార్యక్రమానికి బ్రహ్మ స్థానంలో ఉన్న శ్రీనివాసాచార్యులు ఉండాలని అవగాహన లేదని, దీని వలనే ఉత్సవాంకుర్పాణ సుమారు 3 గంటలు ఆలస్యంగా ప్రారంభించి అత్యంత వైభవంగా నిర్వహించామని సమర్థించుకుని ప్రయత్నం చేశారు. తాను తీసుకున్న క్రమశిక్షణ చర్యలు ముమ్మాటికి సరైందేనని, పాలనపరమైన విధానాలలో రాజీ పడే ప్రసక్తే లేదని అన్నారు. అయితే అర్చకస్వాములు ఆగమ శాస్త్రాలను అనుసరించి మతపరమైన సంప్రదాయాలను ఆచరించే హక్కు అర్చకస్వాములకే ఉందని, దీనిని కార్యనిర్వహణాధికారి తప్పనిసరిగా పాటించాలని అర్చకస్వాములు డిమాండ్ చేస్తున్నారు. శ్రీనివాసాచార్యులు దొంగతనం చేశారని ఈవో అనడం ముమ్మాటికి తప్పేనని, అనధిగా అర్చకులకు భక్తులు భక్తితో కానుకలు సమర్పించడం, అవి స్వీకరించడం జరుగుతూనే ఉంటుందని, కానీ నిబంధనల ప్రకారం దేవస్థాన సన్నిధిలో కానుకలు తీసుకోవడం తప్పుగా ఒప్పుకుంటున్నామని, అంతమాత్రాన దొంగ అనడం సమంజసం కాదని అర్చకస్వాములు సమర్థించుకుంటున్నారు.

**-నిద్రావస్థలో దేవాదాయ శాఖ :** భద్రాచలం దేవస్థానంలో ఒక పక్కన పురోహితులు, మరోపక్కన కార్యనిర్వహణాధికారి ఒకరిపై ఒకరు సోషల్ మీడియా సాక్షిగా ఆరోపణలు చేసుకుంటుంటే నియంత్రించాల్సిన దేవాదాయ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వరుసగా స్వామి వారి ప్రసాదాల పక్కదారి పట్టడం నుంచి ఎంతో పవిత్రంగా భావించే వేలాది తలంబ్రాల ప్యాకెట్లు నిరూపయోగంగా మారడం, గర్భగుడిలోనే అర్చకులు అవినీతికి పాల్పడడం, కార్యనిర్వహణాధికారిపై అర్చకస్వాములు తిరుగుబావుటా ఎగురవేయడం వంటి అనేక సంఘటనలను జరుగుతూ ఆలయ ప్రతిష్టతను దిగజారుస్తున్న దేవాదాయ శాఖ అధికారులు దృష్టి సారించి బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, అసలు ఈ శాఖ అధికారులు కానీ, మంత్రి కానీ పనిచేస్తున్నా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే దేవాదాయ శాఖ మంత్రి, కమీషనర్ జోక్యం చేసుకుని వివాదాలకు, అవినీతికి ఫుల్‌స్టాప్ పెడుతూ ఆలయ ప్రతిష్టతను కాపాడాలని, శ్రీరామనవమి, పట్టాభిషేకాలను దిగ్విజయం చేయాలని భక్తులు కోరుతున్నారు.

**-దేవస్థాన ఈవో వివరణ :**

ఆదివారం అర్చకస్వాములు పాత్రికేయులకు విడుదల చేసిన వీడియోపై దేవస్థాన కార్యనిర్వహణాధికారిను ప్రభాతవార్త వివరణ కోరగా ... ఒక పత్రికలో అర్చకులపై అభ్యంతరకరంగా వచ్చిన వార్తపై ఖండన ఇస్తున్నామని తెలియజేశారని అన్నారు. శ్రీరామనవమి ఉత్సవాల దృష్ట్యా ఏర్పాట్లలో నిమగ్నమైన కారణంలో అర్చకులు వీడియోలో ఏం మాట్లాడారో చూడలేదని బదులిచ్చారు. భద్రాద్రి దేవస్థానంలో ఏం జరుగుతుందో జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, రాష్ట్ర మంత్రులు గమనిస్తున్నారని, ఉత్సవాల అంకురార్పణ కార్యక్రమం ఎందుకు ఆలస్యం అయింతే సాక్షాత్తు శ్రీరాముడికే తెలుసునని అన్నారు.



నేను ఉత్సవాల దృష్ట్యా బిజీగా ఉంటున్నానని సోషల్‌మీడియా, పత్రికల్లో వచ్చి వాటిపై స్పందించేంత తీరిక లేదని, తన సమయం చాలా అమూల్యమైందని అన్నారు.